నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

నిజం News Voice of Truth

సూర్యాపేట | బుధవారం | 23-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 52 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## కుప్పకూలిన అమెరికా స్టాక్ మార్కెట్

అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టాక డొనాల్డ్ ట్రంప్ విప్లవాత్మకమైన చర్యలతో ముందుకుపోతున్నారు. అమెరికా ఎగుమతులపై సుంకాలు విధించే దేశాలపై ప్రతీకార సుంకాలు విధిస్తూ టారిఫ్ సవరణలకు తెరలేపారు. ఈ మార్పులు ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి. తాజాగా నెలకొన్న అనిశ్చితితో అమెరికా మార్కెట్లు సోమవారం నాడు కుప్పకూలాయి.

## ఇంటర్ ఫలితాలలో మెరిసిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు




హుజూర్‌నగర్ ఏప్రిల్22 (నిజం చెపుతాం)ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ 2024-2025 ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఆర్. ఇందు 968, తోట సంజన 926, బైపీసీ విభాగంలో యమున 922, హెచ్ఈసీ విభాగంలో శివసంతు 904, సీఈసీ విభాగంలో కే. నర్సింహ 744,ఓప విభాగంలో వెంకటేష్ 979, ఈటీ విభాగంలో సైదులు 912, ఏఈటీ విభాగంలో కార్తీక్ 762, రాకేష్ 752 మార్కులు, ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో డీ. వనజ 461, ఆలీయా 453, బైపీసీ విభాగంలో లలితకుమార్ 306, హెచ్ఈసీ ఎస్కే. ఆర్ఫియా 467, ఓపలో రిజ్వనా 474, ఈటీలో శివకుమార్ 412, ఏఈటీలో గోపి 401 మార్కులు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడం పట్ల కళాశాల అధ్యపకులు అభినందనలు తెలిపారు.

## దక్షిణ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో

# పర్యాటకులపై ఉగ్రదాడి

- ప్రభుత్వ వర్గాల ప్రకారం కనీసం 25 మంది మృతి
- మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన రావాల్సి ఉందన్న సీఎం ఒమర్ అబ్దుల్లా
- దాడిని ఖండించిన ప్రధాని మోదీ, కఠిన చర్యలకు ఆదేశం
- పరిస్థితి సమీక్షకు శ్రీనగర్ బయలుదేరిన హోం మంత్రి అమిత్ షా



దక్షిణ కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన పహల్గాంలో తీవ్ర ఉగ్రదాడి జరిగింది. పర్యాటకులే లక్ష్యంగా జరిగిన ఈ దాడిలో కనీసం 20 నుంచి 25 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ప్రభుత్వ వర్గాలు ప్రాథమికంగా వెల్లడించాయని ఆంగ్ల మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ ఘటనతో కశ్మీర్ లోయ మరోసారి ఉలిక్కిపడింది.మృతుల సంఖ్యను ఇంకా ధృవీకరించాల్సి ఉందని, పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటిస్తామని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ఇటీవలి సంవత్సరాలలో పౌరులే లక్ష్యంగా జరిగిన దాడుల్లో ఇది అత్యంత తీవ్రమైనదని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.గాయపడిన వారికి చికిత్స అందిస్తున్న ఒక ఆసుపత్రిలోని వైద్యుడు మాట్లాడుతూ, ఈ ఘటనలో గాయపడిన 12 మంది తమ ఆసుపత్రిలో చేరినట్లు తెలిపారు. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అన్నారు.పర్యాటకుల వివరాల కోసం అనంత్‌నాగ్ పోలీసులు అత్యవసర సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పర్యాటకులకు సహాయం లేదా పర్యాటకుల సమాచారం కోసం ఈ ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వివరాలు తెలుసుకోవాలనుకునే వారు 9596777669, 01932225870 నెంబర్లకు ఫోన్ చేయవచ్చని లేదా 9419051940 నెంబర్‌కు వాట్సాప్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపింది. జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందించారు. ఈ దాడిలో దాదాపు 20 మంది మరణించినట్లు తెలుస్తోంది.పహల్గాం దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపిన ప్రధాని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.దాడి వెనుక ఉన్న వారిని ఎట్టి పరిస్థితుల్లో విడిచిపెట్టే ప్రసక్తి లేదని ప్రధాని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారి దుష్ట అజెండా ఎప్పటికీ విజయవంతం కాదని అన్నారు. ఉగ్రవాదంపై పోరాడాలనే తమ సంకల్పం అచంచలమైనదని, ఇలాంటి దాడుల వల్ల అది మరింత బలపడుతుందని అన్నారు.పర్యాటకులపై దాడి ఘటన తీవ్రంగా బాధించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. దాడికి పాల్పడిన వారిని వదిలిపెట్టబోమని అన్నారు. నేరస్థులపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఘటన గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వివరించానని, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అత్యవసర భద్రతా సమీక్ష కోసం శ్రీనగర్ వెళుతున్నట్లు తెలిపారు.

## ఆ పోలీసు అధికారుల పేర్లు రాసి పెట్టుకుంటాం..

# రిటైరైనా వదిలేది లేదు...

- లగచర్ల బాధితులను కొంతమంది పోలీసులు వేధిస్తున్నారని తెలిసిందన్న కేటీఆర్
- మూడేళ్లలో అధికారంలోకి వచ్చి చర్యలు తీసుకుంటామన్న కేటీఆర్
- సీఎం క్షమాపణ చెప్పాలని, పోలీసులను తొలగించాలని డిమాండ్
- చర్యలు తీసుకోకుంటే సుప్రీంకోర్టుకు వెళతామని హెచ్చరిక
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



లగచర్ల బాధితులను ఇంకా కొందరు పోలీసులు వేధిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి అధికారుల పేర్లను రాసిపెట్టుకుంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మరో మూడేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అప్పుడు అతిగా ప్రవర్తించిన అధికారులు రిటైర్ అయినా, ఎక్కడ ఉన్నా వారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారువికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన మహిళలు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల నిర్వహణకు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, లగచర్ల భూసేకరణ వివాదంలో మహిళలపై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. బాధ్యులైన పోలీసు అధికారులను వెంటనే విధుల్లోంచి తొలగించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై తాము జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్సీ), జాతీయ మహిళా కమిషన్‌లను ఆశ్రయించినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వ వైఖరిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్ఆర్సీ తీవ్రంగా తప్పుబట్టిందని కేటీఆర్ గుర్తు చేశారు. మానవ హక్కుల కమిషన్ నివేదిక తర్వాత అయినా రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోని పక్షంలో సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామని అన్నారు.ఎన్‌హెచ్ఆర్సీ సూచించిన విధంగా ఆరు వారాల్లోగా చర్యలు తీసుకోకుంటే రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి పాత్ర ఉందని భావించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. లగచర్లలో భూసేకరణపై హైకోర్టు స్టే విధించినప్పటికీ భూసేకరణ ప్రక్రియ కొనసాగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిం

## కర్రెగుట్టల్లో... కాల్పుల మోత



- పోలీసులకు, మావోయిస్టుల నడుమ కొనసాగుతున్న ఎదురుకాల్పులు
- కర్రె గుట్ట లను చుట్టుముట్టిన భద్రతా బలగాలు..
- బాంబుల మోతతో.. దద్దరిల్లుతున్న కర్రెగుట్టలు.

చర్ల ఏప్రిల్ 22 (నిజం చెపుతాం) ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని తెలంగాణ చతీష్ గడ్ సరి హద్దులోని కర్రే గుట్టలు కాల్పుల మోతతో దద్దరిల్లుతున్నాయి.మంగళవారం ఉదయం నుంచి ఎదురు కాల్పులు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.. ఇప్పటి వరకు ఓ మావోయిస్టు మృతి చెందినట్లు సమాచారం అందుతోంది.అయితే ఈ ఎదురు కాల్పులకు సంభందించిన అధికారిక ప్రకటన రావాల్సి ఉందిఇప్పటికే మావోయిస్టు పార్టీ కర్రిగుట్టల వైపు రావొద్దు అంటూ లేఖ ద్వారా హెచ్చరించిన సంధర్భాలు ఉన్నాయి.అయితే ఇదిలా ఉంటే కర్రెగుట్టలను ప్రస్తుతం 2000 పైగా పోలీసు బలగాలు చుట్టుముట్టాయి.కర్రెగుట్టలను బాంబులు తుపాకుల మోతతో దద్దరిల్లితోంది ఇప్పటివరకు జరిగిన వరుస ఎన్కౌంటర్లలో అధిక సంఖ్యలో మావోయిస్టులే కోల్పోవడంతో మావోయిస్టులకు భారీ దెబ్బ తగిలిందనే చెప్పాలి. కర్రెగుటల్లో వాంటెడ్ మావోయిస్టు హిడ్మా మావోయిస్టు అగ్ర నాయకులు తమ ప్రాణాలను కాపాడుకునేందుకు ఉన్నారనే పక్క సమాచారం మేరకు భారీ సంఖ్యలో భద్రతా బలగాలు కర్రెగుట్టలను చుట్టుముట్టారు దీంతో కర్రెగుట్టలు తుపాకుల మోతలతో దద్దరిల్లుతున్నాయి. చుట్టు ప్రక్కల ఉన్న అటవీ గ్రామాల ప్రజలు ఎప్పుడు ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని బతుకు తున్నారు. కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చేసిన వాగ్దానం తో మావోయిస్టులను హతమార్చాలనే లక్ష్యంగా భద్రతా బలగాలు బచావో కర్రెగుట్టల పేరుతో ఆపరేషన్ మొదలైంది.

## జూన్ 14న గద్దర్ తెలంగాణ ఫిల్మ్

# అవార్డుల ప్రదానోత్సవం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందించనున్న గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవ తేదీ ఖరారైంది. ఈ వేడుకను జూన్ 14వ తేదీన హైదరాబాద్‌లోని హైటెక్స్ లో ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు ప్రకటించారు. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో జరిగిన అవార్డుల కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.దాదాపు 14 సంవత్సరాల విరామం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఈ చలనచిత్ర పురస్కారాలను అందిస్తోందని దిల్ రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ గుర్తుచేశారు.

## భారత్ కు ఎఫ్-35 యుద్ధ విమానాలు అందించేందుకు సిద్ధం



భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంపై చర్చల విధివిధానాలు ఖరారయ్యాయని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రకటించారు. తన భారత పర్యటనలో భాగంగా జైపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీల దార్శనికతను సాకారం చేయడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని పేర్కొన్నారు. అమెరికా, భారత్ రెండూ అభివృద్ధి చెందాలని ట్రంప్ కోరుకుంటున్నారని వాన్స్ స్పష్టం చేశారు.భారత్‌తో న్యాయమైన వాణిజ్య భాగస్వామ్యాన్ని ట్రంప్ ప్రభుత్వం కోరుకుంటుందని, భాగస్వామ్య దేశాలతో మంచి ఒప్పందాలు చేసుకోవడానికి అమెరికా సిద్ధంగా ఉందని వాన్స్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# బీసీ బిల్లు పై కేంద్రం స్పందించాలి బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ

మునుగోడు ఏప్రిల్ 22 (నిజం న్యూస్): తెలంగాణలో బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన చట్టాన్ని తమిళనాడు తరగాలో 9వ షెడ్యూల్లో చేర్చి బీసీ రిజర్వేషన్లు రాజ్యాంగ భద్రత కల్పించలపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలి మంగళవారం నాడుమండల కేంద్రంలో విలేకరుల ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం వెంటనే



స్పందించాలని వారు డిమాండ్ చేశారు అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును రాష్ట్ర గవర్నర్ కూడా ఆమోదించి రాష్ట్రపతికి పంపించి వారం రోజులు గడుస్తున్న ఈ బిల్లుపై ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని అన్నారు అసెంబ్లీలో చేసిన బిల్లును రాష్ట్ర బిజెపి మద్దతు కూడా తెలిపిందని కేంద్ర ప్రభుత్వం ఎందుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని అన్నారు బీసీ బిల్లును వెంటనే ఆమోదించాలని వారు డిమాండ్ చేశారు...

# నూతన బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు ఏప్రిల్ 22 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని మంగళవారం నాడు ఎమ్మెల్యే గృహం నందు మర్యాదపూర్వకంగా వారిని కలవగా నూతన కార్యవర్గాన్ని అభినందించి వారికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.నూతన అధ్యక్షుడు మిరియాల వనమరాజు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు తుంగ హరికృష్ణ,ప్రధాన కార్యదర్శి ఎండి.చాంద్ పాషా,సహాయ కార్యదర్శి రావుల రవీందర్,కోశాధికారి ఫారునది రవికుమార్,గొట్టిపాముల సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు సంక్షేమ పథకాలు నిష్పక్షపాతంగా అందించాలి

### - జిల్లా కార్యవర్గ సభ్యులు రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు.గురజా రామచంద్రం

మునుగోడు ఏప్రిల్ 22 (నిజం న్యూస్): ప్రభుత్వం పేదలకు అందించే సంక్షేమ పథకాలు నిష్పక్షపాతంగా అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజా రామచంద్రం కోరారు మంగళవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు రైతాంగం పండించిన వరి ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేయాలని కోరారు అకాల వర్షాల కారణంగా రైతులు పండించిన పంటలు నేలపాలవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు వడగల్లు అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత కల్లోలాలను సృష్టించేందుకు పాటుపడుతుందని అందులో భాగంగానే వకు బోర్డు సవరణ బిల్లు సవరించడమే అందుకు నిదర్శనమని ఆందోళన వ్యక్తం చేశారు గ్రామాల్లో ప్రజల మౌలిక వసతుల కల్పన కోసం అధిక నిధులు కేటాయించాలని ఇంటి స్థలాలు లేని పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇల్లు కట్టివాలని, పెన్షన్లు తదితర సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు నల్గొండ జిల్లాలో నూతన పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగ సమస్యను




పరిష్కరించాలని కోరారు. మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ గట్టుప్పల్ నారాయణపూర్ మునుగోడు ప్రాంతాల్లో కాలుష్య ఫార్మా కంపెనీల అనుమతులను రద్దు చేయాలని కోరారు పెండింగ్లో ఉన్న డిండి ఎత్తిపోతల బ్రాహ్మణ వెళ్ళాముల ప్రాజెక్టుల నీటితో మునుగోడు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాలని కోరారు. సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలని మేడే ఉత్సవాలు గ్రామ గ్రామాన కార్మికులు కర్షకులు ఘనంగా జరుపుకోవాలనిఅన్నారు . ఈ సమావేశానికి బిలాలు అధ్యక్ష వహించగా మాజీ జడ్పిటిసి గోస్కొండ లింగయ్య, మండల సహాయ కార్యదర్శి మందుల పాండు, సింగిల్ విండో డైరెక్టర్ మాజీ సర్పంచ్ ఉప్పునూతల రమేష్, బిసి, హక్కుల సాధన సమితి నాయకులు ఈదులకంటి కైలాస్, ఎండీ జానీ, కాగితం వెంకన్న, దుబ్బ వెంకన్న, కృష్ణయ్య, ఎల్లయ్య శంకర్ లింగస్వామి దయాకర్, మందకృష్ణ, సత్యనారాయ ణతదితరులు పాల్గొన్నారు...

# చలో వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### - మాజీ ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ

ఆలేరు ఏప్రిల్ 22 (నిజం చెపుతాం)వరంగల్ జిల్లా లోని ఎల్కతుర్తిలో ఏప్రిల్ 27వ తేదీన బీఆర్ఎస్ నిర్వహించే భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని మాజీ ఆర్టీఏ మెంబర్,బీఆర్ఎస్ యువజన నాయకులు పంతం కృష్ణ పిలుపునిచ్చారు.ఈ మేరకు ఆయన అతను మాట్లాడుతూ భారీ బహిరంగ సభలు నిర్వహించడంలో బీఆర్ఎస్ పార్టీని మించిన



రాజకీయ పార్టీ లేదనన్నారు.సిల్వర్ జూబ్లీ బహిరంగ సభను కనీవినీ ఎరుగనిరీతిలో నిర్వహించేందుకు పార్టీ ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు.బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రసంగాన్ని వినేందుకు దేశంలోని రాజకీయ పార్టీల నాయకులు,మేధావులు ప్రజలు ఎంతగానో ఆసక్తి కనబరుస్తున్నారని వెల్లడించారు.పార్టీలకతీతంగా ప్రజలు అభిమానులు బహిరంగ సభకు వచ్చేందుకు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ నాయకులు బహిరంగ సభకు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సీపీఐ (ఎం-ఎల్) పార్టీ ఆవిర్భావం ఈ దేశంలో చారిత్రక పరిణామం

### - ఆర్.జనార్దన్ సీపీఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి

ఆలేరు ఏప్రిల్ 22 (నిజం చెపుతాం)కమ్యునిస్టు పార్టీ పేరుతో సరికొత్త పార్లమెంటరీ పంథాను అనుసరిస్తున్న సీపీఐ(ఎం) విధానాలను ఎండగడుతూ,ఈ దేశ విప్లవోద్యమానికి కొత్త దారులు చూపిన చారిత్రక నిర్ణయం సీపీఐ (ఎం-ఎల్) పార్టీ ఆవిర్భావం అని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్ అన్నారు.ప్రపంచ ప్రప్రథమ సోషలిస్టు రాజ్య నిర్మాత,మార్క్సిస్టు మహోపాధ్యాయుడు వ్లాదిమిర్ లెనిన్ 155వ జయంతి మరియు సీపీఐ (ఎం-ఎల్) పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆలేరులోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఎర్రజండాను పార్టీ భువనగిరి డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ ఎగురవేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో జనార్దన్ మాట్లాడుతూ పార్లమెంటరీ పంథా ద్వారా ఈ దేశంలో ప్రజలకు ఉపయోగపడే ఏ విధమైన చర్యలు తీస్కోలేమని,ఆ పంథాను అనుసరించడం అంటే,ఈ దేశంలోని బూర్జువా,పెట్టుబడిదారీ,పాలక వర్గ పార్టీలకు ఊడిగం చేయడం తప్ప,దోపిడీ,పీడన,అణచివేతల గురవుతున్న ప్రజలకు అన్యాయం చేయడమే అని,సీపీఎం పార్టీతో తెగదెంపులు చేసుకొని ఈ దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయాలను,ప్రత్యామ్నాయ వ్యవస్థను నిర్మాణం చేయాలని,దున్నే వానికే భూమి నినాదంతో నూతన ప్రజాస్వామిక విప్లవం సాధించాలని,అది దీర్ఘకాలిక సాయుధ ప్రజాయుద్ధ పంథా మార్గం ద్వారానే సాధ్యమవుతుందని,1969 ఏప్రిల్ 22 నాడు సీపీఐ (ఎం-ఎల్) పార్టీగా అవతరించిందని,చారు మజుందార్,కానూసన్యాల్ నుండి నేటి వరకూ దున్నే వారికే భూమి నినాదంతో దేశంలో అనేక ప్రాంతాలలో ఎడతెరపి లేని భూపోరాటలు చేసి భూస్వాముల చెరలో ఉన్న లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి పెట్టిందని,ఈ




పోరాటంలో ఎంతో మంది తమ అమూల్యమైన ప్రాణాలను,జీవితాలను అర్పించారని,వారి ఆశయమైన నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం మార్క్సిజం,లెనినిజం,మావో ఆలోచన విధానంతో పోరాటాలు చేస్తున్న ఎం-ఎల్ గ్రూపులన్ని ఏకం కావాలని,ఈ దేశంలో విప్లవాన్ని నిర్మించడానికి విప్లవకారుల ఐక్యత తక్షణ అవసరమని అన్నారు.రష్యా లాంటి అతిపెద్ద దేశంలో కార్మిక,కర్షకులను ఏకం చేసి విప్లవాన్ని సాధించిన లెనిన్ నడిపిన వర్గ పోరాటా స్ఫూర్తితో ఈ దేశంలో దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,ప్రజా సంఘాల నాయకులు ఆర్.సీత,మామిడాల సోమయ్య,కల్లెపు అడివయ్య,బేజాడి కుమార్,గడ్డం నాగరాజు,చిర బోయిన రాజయ్య,టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి,ఇక్కిరి శ్రీనివాస్,పిన్నపురెడ్డి రాఘవ రెడ్డి,ఆర్ ఉదయ్,గడ్డం యాదగిరి,చిరబోయిన కొమురయ్య,కొమ్మిడి గోపాల్ రెడ్డి,తమ్మడి అంజయ్య,కుర్రి మార్కండేయ,గడ్డం మంకయ్య,వంగాల నర్సింహారెడ్డి,ఉచ్చంతల మల్లేష్,బూష శ్రీశైలం,తమ్మడి రమేష్,పంజాల మురళి,ఇరుగదిండ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ర్యాంకులను కైవసం చేసుకున్న వీ.ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు

ఆలేరు ఏప్రిల్ 22 (నిజం చెపుతాం) తెలంగాణలో మంగళవారం నాడు వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక (వీ.ఆర్) వెంకటరమణ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులను కైవసం చేసుకున్నారు. సెకండ్ ఇయర్ ఎం.పీ.సి లో సారియా తబుస్సుమ్ 990/1000, వంటేరు నందిత 982 /1000,బి.పీ.సి లో హన్నా హెలెన్ 965 /1000,దూశెట్టి సాయి భవ్య శ్రీ 962 /1000,సి.ఈ.సి లో పాశికంటి ఉదయ్ మహేష్ 921/1000,ఆకాష్ చౌదరీ 918/1000 మరియు ఫస్ట్ ఇయర్ లో ఎం.పీ.సి లో బైరి అక్షిత 463/470,సుంచు శాంతి సుధ 462/470,బి.పీ.సి లో కోయిలకారి మేఘన 426 / 440,పర్రె ప్రణీత 425/440 సి.ఈ.సి లో లోచారపు సాత్విక 457/500,మామిడాల తులసి 453/500 మార్కులు సాధించారు.ఉత్తమ మార్కులు సాధించి ఆలేరు ను రాష్ట్ర స్థాయి లో నిలిపిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప ప్రత్యేకంగా అభినందించి వారు మాట్లాడుతూ ఆలేరు వీ.ఆర్ కళాశాల కార్పొరేట్ కి ధీటుగా ఉన్నత విద్య ని అందిస్తున్నదని,ఈ




అవకాశాన్ని మన ఆలేరు పరిసర ప్రాంత విద్యార్థులు,తల్లిదండ్రులు గమనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ నాళం సునంద,వైస్ ప్రిన్సిపాల్ ఉప్పలి రాజు,అధ్యాపకులు పరుశరాములు,మానస,భాస్కర్,మధుసూధన్,కమలాకర్,సునంద, వీరచారీ,ఉప్పాచారీ,క్రిష్ణ కుమార్,రమేష్, జ్యోతి,ఇందిర,సింధు,నర్మద తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు

### - విద్యార్థులను అభినందించిన చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 22(నిజం చెపుతాం)ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ మార్చి 2025 పరీక్ష ఫలితాలను మంగళవారం రోజు విడుదల చేసినారు. ఈ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులకు వరుసగా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ నందు జెల్ల నికిత 476/500 మరియు నిమిలే దేవి 456/500 రాష్ట్ర ర్యాంకులతో ముందున్నారు. ఎం.పి.హెచ్.డబ్ల్యు కోర్సు నందు శ్రీదివ్య 453/500 మరియు పల్లపు చిత్ర 450/500 మార్కులతో యాదాద్రి భువనగిరి జిల్లా ఫస్ట్ తో ముందంజలో ఉన్నారు. రెండవ సంవత్సరం విద్యార్థులకుఎం.పి.హెచ్.డబ్ల్యు గంధమల్ల సునంద 965/1000,చాట్ల దీపిక 962/1000 రాష్ట్ర ర్యాంకుల తోపాటు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ నందు బోదాసు నికిత 900/1000,సిరిపంగ మానస 899/1000, అశ్విని 896/1000 ఎలక్ట్రికల్ టెక్నాలజీ నందు వరికుప్పల కృష్ణ 939/1000 కందకట్ల రాజు 916/1000 రాష్ట్ర ర్యాంకులు



సాధించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల రాష్ట్ర ర్యాంకులు సాధించడంలో ఎప్పుడూ ముందుంటుందని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా రాష్ట్ర ర్యాంకులు సాధించిందని గర్వంగా తెలియజేశారు. విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బర్ల బిక్షం మాట్లాడుతూ... మా విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రతి సంవత్సరం మా రికార్డులను మేమే బ్రేక్ చేసుకుంటున్నాము అని అన్నారు.మాకు సాటి ఎవరూ లేరు మాకు పోటీ ఎవరూ కారు అంటూ ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ కొరటి కంటి శ్రీధర్ గౌడ్ తోపాటు వైస్ ప్రిన్సిపల్ కేతావత్ నరసింహ,అధ్యాపకులు చందా వెంకటేశ్వర్లు, నల్లమాస రాజు గౌడ్,బుగ్గ వెంకటేష్,నరేందర్ యాదవ్,మునుపటి చైతన్య పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# డి.నాగారంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చౌటుప్పల్,ఏప్రిల్ 22(నిజం చెపుతాం): పి.ఎ.సి.ఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డి.నాగారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య గార్లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు మాట్లాడుచూ పి.ఎ.సి.ఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో(12) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు.రైతులు తమ ధాన్యాన్ని విధిగా ఆరబెట్టుకోవాలని తాలు,పెడ్డ,రాళ్లు లేకుండా శుభ్రపరచుకోవాలని తెలిపారు.మండల వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన సందర్భంగా రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఇప్పటికే(6) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో 51 మంది రైతుల నుండి 5920 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి,కేటాయించిన రైస్ మిల్లుకు పంపించడం జరిగిందని తెలిపారు.

# భూ భారతి చట్టం రైతులకు అండ...

### -రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వలిగొండ ఏప్రిల్ 22 (నిజం చెపుతాం)మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన భూభారతి సదస్సు కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాల తోపాటూ గత ప్రభుత్వం ఆలోచన రహితంగా 2020 చట్టం ద్వారా ధరణిని తీసుకొచ్చిందో ఆనాటి నుండి సామాన్య ప్రజలు, రైతులు ఎన్ని కష్టాలు, ఇబ్బందులు పడ్డారో ఆ కష్టాల విముక్తి కోసం భూభారతి 2025 చట్టాన్ని ఈ ప్రభుత్వం తీసుకొచ్చామన్నారు. రాజీవ్ యువ వికాస్, గృహలక్ష్మి పథకాలు త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. భూభారతి చట్టం గురించి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు చాలా క్లుప్తంగా వివరించారని కొనియాడారు. ఒక సంవత్సరం కాలం పాటు భూ చట్టం గురించి చర్చించి భూభారతి చట్టాన్ని అమలులోకి తేసుకొచ్చామన్నారు. భవిష్యత్తులో ఈ చట్టమే మనకు శ్రీరామరక్ష అని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ధరణి చట్టాన్ని గంగలో కలిపేసి రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఏ ఇబ్బందులు లేకుండా భూభారతి చట్టాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం,





యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆర్డిఓ తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, వివిధ గ్రామాల నాయకులు, రైతులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరంగల్ లో ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి






## - బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం
## - భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 22(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్థానిక బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో భువనగిరి మండల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన జరగబోయే ఛలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చెయ్యడానికి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశంలో పాల్గొన్న భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భువనగిరి నియోజకవర్గం నుండి దాదాపు పది నుండి 12 వేల మంది సభకు తీసుకెళ్లాలని దానికి సంబంధించిన ఏర్పాట్ల కోసమే ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు వచ్చే ప్రజలు ప్రతి బస్సులో ఎంతమంది ఉన్నారు, వారి పేర్లతో నోట్ చేసుకొని సభ ప్రాంగణానికి ముందుగా చేరుకోవడానికి ప్రయత్నించాలని,సభకు వెళ్లే రోజు ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించి సభకు బయలుదేరాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీ 420 హామీల్లో ఏ ఒక్కటి కూడా పూర్తి చేయలేదని కెసిఆర్ ఉన్నప్పుడే రాష్ట్ర ప్రజలు, రైతులు సంతోషంగా ఉన్నారని,ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కి సంవత్సర కాలంలోనే వ్యతిరేకత వచ్చింది. ప్రజలంతా మళ్ళీ సీఎం గా కేసీఆర్ ని చూడాలనుకుంటున్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కెసిఆర్ సీఎం అవుతారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,మాజీ జెడ్పిటిసి సుబ్బారీ బీరు మల్లయ్య,మాజీ ఎంపీపీలు అతికం లక్ష్మీనారాయణ గౌడ్,కేశవపట్నం రమేష్,మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, బల్మూరి మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు జడల యశిల్ గౌడ్,ర్యాకల శ్రీనివాస్,బత్కా అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పంతుల నాయక్, మాజీ జెడ్పిటిసి సందేల సుధాకర్,మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు,సిల్వేరు యేసు కంకల కిష్టయ్య జమ్ముల రమేష్,గౌరారం నరేష్, ఎనబోయిన సత్యనారాయణ,నర్రా చంద్రశేఖర్,మాజీ సర్పంచ్లు కటిక జంగయ్య,చిన్నం మల్లికార్జున్,బొమ్మరపు సురేష్,పడాల వెంకటేష్, కడమంచి ప్రభాకర్,కస్తూరి శ్రీశైలం,ఈర్ల కృష్ణ, మద్ది బుచ్చిరెడ్డి, పురుషోతు రెడ్డి నాయక్,మంజు నాయక్,మాజీ ఎంపీటీసీలు సామల వెంకటేష్,రాసాల మల్లేష్ యాదవ్,బుక్క కొండల్ రెడ్డి,ఉడుత ఆంజనేయులు యాదవ్, అనుమగంటి వెంకటేష్,నోముల మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు మూలే నాగేంద్ర బాబు, బిఆర్ఎస్ మండల యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ సిలువేరు మధు మరియు బిఆర్అస్ పార్టీ నాయకులు రాసాల శేఖర్,కొండూరు సత్యనారాయణ గౌడ్ శెట్టి శ్రీకాంత్,బొట్టు మల్లేశం,పైళ్ల దేవేందర్ రెడ్డి,ఉడుత రామచందర్, నరసింహ,పాశం మహేష్, నరసింహ గౌడ్ పల్లెర్ల జహంగీర్ మరియు రేపాక యాదగిరి,పల మహేష్ గౌడ్,నల్లమాస అశోక్,నర్ర చంద్రశేఖర్ మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శరవన్ క్లబ్ ఆధ్వర్యంలో బీచ్ క్లీనింగ్...

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రిల్ 22 : -అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ బీచ్ క్లీనప్ డ్రైవ్తో వరల్డ్ ఎర్త్ డేని జరుపుకుంది. ప్రపంచ ఎర్త్ డేను పురస్కరించుకుని కాకినాడలోని ఎన్టీఆర్ బీచ్లో అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు యాళ్ళ రత్నరావు ఆధ్వర్యంలో బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నరావు మాట్లాడుతూ బీచ్ల వంటి బహిరంగ ప్రదేశాల్లో పరిశుభ్రత పాటించాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. పూర్వపు జిల్లా గవర్నర్ కొవ్వూరి మునిరెడ్డి ఎప్పటికప్పుడు స్వచ్ఛ కార్యక్రమాల ఆవశ్యకత గురించి మాట్లాడుతూ, చెత్తను వేయవద్దని ప్రజలను కోరారు. క్లబ్ వ్యవస్థాపకులు దిలీప్ కుమార్ సధనాని బీచ్ పరిశుభ్రత గురించి వివరించారు. మన బీచ్లను శుభ్రంగా ఉంచుకోవడం కేవలం కర్తవ్యం కాదని మనం వదిలిపెట్టిన వారసత్వం."అని అన్నారు.



ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఆశు సదనాని, రవిశంకర్ పట్నాయక్, జె కృష్ణ ప్రసాద్, పాలూరి సుబ్బారావు, యాళ్ళ పద్మ, కుడిపూడి వెంకటేశ్వరరావు, ఈశ్వరి మనోహర్, క్లబ్ కార్యదర్శి డి రామకృష్ణ, ఎం మృణాల్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహాన్ని అదుపులో ఉంచాలి...

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 22 :- మధుమేహం దీర్ఘకాలిక వ్యాధని దానిని అదుపులో ఉంచకపోతే శరీరం లోపల అవయవాలను దెబ్బతీస్తూ ప్రాణాపాయ స్థితికి నెట్టే అవకాశం ఉందని రమణ క్రిమికల్ లేబరేటరీ అధినేత ఎల్ .కృష్ణమూర్తి పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో రమణ క్లినికల్ లేబరేటరీ సౌజన్యంతో మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా రక్త పరీక్షలు జరిగాయి .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంలో ఉత్పత్తి అయిన ఇన్సులిన్ ను రక్తం సరిగ్గా గ్రహించకపోవడం వలన రక్తంలో గ్లూకోజ్ సాయి అధికమై మధుమేహానికి కారణం అవుతుందని అన్నారు .రక్తంలో చక్కెర మోతాదును బట్టి వైద్యులు మందులను సూచిస్తారని అన్నారు. వాటిని వాడుతూ తగిన ఆహార నియమాలు పాటిస్తూ రోజు కి కనీసం 45 నిమిషాల పాటు వ్యాయామం చేయాలని కృష్ణమూర్తి




తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, న్యాయవాది యనమల రామం, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల కొరకు నిరుద్యోగులకు ఇచ్చిన మాటకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది..

బాపట్ల (నిజం చెపుతాం)కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉంటుంది, ఐదు సంవత్సరాలలో ఒక్క టీచర్ పోస్టు కూడా , భర్తీ చేయకుండా విద్యార్థులను నిరుద్యోగులను మోసం చేసిన దుర్మార్గుడు జగన్. గవర్నమెంట్ విద్యా వ్యవస్థలో గత ఐదు సంవత్సరాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా పాఠాలు బోధించే ఉపాధ్యాయులు లేక ఎందరో విద్యార్థులు ఎన్ని ఇబ్బందులు పడ్డారో ,కోచింగ్ సెంటర్లలో ఇదిగో నోటిఫికేషన్ పేరుతో, ఎంతోమంది యువత ఎన్ని ఇబ్బందులు పడ్డారో, ఒక్క పోస్టు కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగులు ఎంతమందిని మోసం చేశారు వైసీపీ ప్రభుత్వంలో, కానీ ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి సంతకం చేయడం ,వెంటనే టెట్ ప్రక్రియ పూర్తి చేయటం ,మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం, మొత్తం ప్రక్రియ మూడు నెలల్లో పూర్తి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేయడం పట్ల పల్లం సరోజిని జీవన్ తమ హర్ష వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ నాశనం చేసి, ఎయిడెడ్ స్కూళ్లను మరియు విలీన ప్రక్రియ పేరుతో స్కూలు తీసివేసి ,ఉపాధ్యాయ పోస్టులు ఒక్కటి కూడా నియామకం చేయని పరిస్థితి మనమందరము గమనించాం .దానివల్ల ఎంతో నిరుద్యోగులు వయోపరిమితి దాటి ఇబ్బందులు తెలుసుకొని ,నారా లోకేష్ గారు వయోపరిమితి విషయంలో ఆ అంశం పైన సానుకూలంగా వ్యవహరించి ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,సహచర మంత్రివర్గంతో చర్చించి ఎన్నో వేలమంది నిరుద్యోగులు కు అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వానికి, భావితరాల భవిష్యత్తు కోసం విద్యావ్యవస్థలో కీలకమైన ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయడంలో కీలక పాత్ర పోషించిన మంత్రివర్యులు నారా లోకేష్ గారికి, అలాగే, బాపట్ల నియోజకవర్గంలో పలు స్కూల్స్ అభివృద్ధి కొరకు ప్రతిపాదన లు పంపడం ముందస్తుగా బాపట్ల మున్సిపల్ హై స్కూల్ అభివృద్ధి కొరకు నిధులు తేవడంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేసేన నరేంద్ర వర్మ రాజు ఎంతగానో కృషి చేసి సఫలీకృతులయ్యారని ,డిజిటల్ లైబ్రరీ కొరకు నిధులు సమకూర్చిన బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ గారికి, జిల్లా అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న ప్రతి ఒక్క కూటమి నాయకులకు అధికారులకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన బాపట్ల పార్లమెంట్ టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్

# శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషకాహార పక్షోత్సవం





కాకినాడ, ఏప్రిల్ 22 (నిజం ప్రతినిధి): మహిళలు గర్భధారణ సమయం నుంచి మొదటి వెయ్యరోజులు సంరక్షణపై పూర్తి శ్రద్ధ వహించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం విధాన గౌతమి సమావేశ మందిరంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషకాహార పక్షోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు గర్భధారణ సమయంలో పౌష్టికాహారం తీసుకోవాలని, కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని తగినంత విశ్రాంతి తీసుకోవడం, మానసికంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండటం ద్వారా గర్భిణీ మానసిక ఆరోగ్యం బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుందని ఆయన అన్నారు. బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలల లోపు తీసుకోవలసిన జాగ్రత్తలు చాలా ముఖ్యమైనవని అందులో బిడ్డ పుట్టిన గంట లోపు తల్లిపాలు ఇవ్వాలన్నారు. మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలను మాత్రమే ఇవ్వాలని ఆయన సూచించారు . పుట్టిన వెంటనే బిడ్డకు బీసీజీ, ఓపివి హెపటైటిస్-బి టికాలు వేయించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. తల్లిపాలు పుష్కలంగా రావడానికి తల్లి పౌష్టికాహారం తీసుకోవాలని, పరిశుభ్రం పాటిస్తూ బిడ్డకు ఎటువంటి అనారోగ్యం గురి కాకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. బిడ్డ ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల లోపు తల్లిపాలను కొనసాగిస్తూ అదనపు పోషకాహారం అందించాలని ఆయన సూచించారు. మెత్తగా చేసిన ఆహారం, పండ్లు, కూరగాయలు, పప్పు దినుసులు , మాంసము, గుడ్డు, చేప మొదలైనవి రోజుకు కనీసం నాలుగైదు సార్లు బిడ్డకు తినిపించాలని, టీకాలు పూర్తిగా వేయించి బిడ్డ మానసిక శారీరక అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.విజయ కుమారి మాట్లాడుతూ ఏప్రిల్ 8 నుంచి 22 వరకు పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమాలు వివిధ శాఖల సమన్వయంతో గ్రామగ్రామాన, పట్టణాల్లో, వార్డుల్లో అలాగే ప్రతి పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పక్షోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అన్ని సాంఘిక వర్గాల ప్రజలందరికి సరైన పోషణ, జీవిత కాలంలోని మొదటి వెయ్యిరోజుల ప్రాముఖ్యత (తల్లి గర్భం దాల్చిన మొదటిరోజు నుండి బిడ్డకు 2 సంవత్సరాలు నిండే వరకు), పోషకాహారం మరియు విద్య, వృద్ధి పర్యవేక్షణ, పరిపూర్ణ కరమైన ఆహారం , రక్తహీనత నివారణ, విరేచనాల నివారణ, మెరుగైన పాలన కోసం సాంకేతికత , పర్యావరణ రక్షణ పరిశుభ్రత, మరియు పారిశుధ్యం పై అవగాహన కల్పించి వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావాలన్నారు.రాష్ట్ర మంతటా ఈ కార్యక్రమాన్ని ఏప్రిల్ 8వ తేదీన ప్రారంభించడమైయిందన్నారు . ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం "ప్రతి ఒక్కరికి పౌష్టికాహారం నినాదం తో ప్రజలను చైతన్య వంతులను చేసేందుకు పైన తెలిపిన అంశాలపై రోజు వారీగా వివిధ కార్యక్రమాలను జిల్లా, మండల, గ్రామా స్థాయిలలో చేపట్టమన్నారు. ఈ కార్యక్రమాలలో బాగంగా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వరంలో వివిధ శాఖల వైద్య %-% ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, వివిధ శాఖల సమన్వయంతో జిల్లా స్థాయి లో ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. జిల్లా వైద్యాధికారి డా.జె.నరసింహ నాయక్ మాట్లాడుతూ పుట్టిన ప్రతిబిడ్డ 2.5 కేజీలు ఉండాలని ఆయన తెలిపారు. తల్లి సరైన పోషకాహారం తీసుకోక పోయినట్లయితే తక్కువ బరువుతో పిల్లలు పుట్టి అనారోగ్యానికి గురవుతారని ఆయన అన్నారు. బిడ్డ వయసును బట్టి ఎత్తు, బరువు ఉండాలని ఆయన సూచించారు. పిల్లలకు ఫిజికల్ ఎక్సర్సైజ్ విధిగా ఉండాలని, సమతుల్య ఆహారం అందించాలని ఆయన సూచించారు. సంపూర్ణ ఆహారం వల్ల ఎక్కువ రోజులు ఆరోగ్యంగా జీవించడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. పిల్లలకు విధిగా ఇమ్యూనైజేషన్ చేయించాలని, తద్వారా పిల్లల ఆరోగ్యం పరిరక్షణకు అవకాశం ఏర్పడుతుందని ఆయన అన్నారు.మెప్మా పీడీ ప్రియంవద మాట్లాడుతూ తల్లి మంచి ఆహారం తీసుకుంటేనే మంచి బిడ్డకు జన్మనిస్తుందని తద్వారా మంచి సమాజానికి దోహదపడతారని ఆమె అన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టిక ఆహారాన్ని విధిగా తీసుకోవాలని ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడాలని పీడీ మెప్మా సూచించారు.ఈ సందర్భంగా హాజరైన 13 మంది గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమానానికి హాజరైన అధికారులు అందరు ఆయా శాఖల అంశాలపై వారి వారి శాఖల ద్వారా అందించే సేవలు ఏ విధముగా ఉపయోగించుకోవాలి అనే అంశాలపై అవగాహన కలిగించారు. పోషణ పక్వాడ కార్యక్రమం పై టి. యువ చంద్ర బృందం చే కళాజాత ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమానికి సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.నాగార్జున, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి కే వీ సుబ్బారావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ స్వర్ణలత, సిడిపిఓ టిడిఆర్ పద్మావతి, డీఆర్డిఏ ఏపీఎం అనిల్ కుమార్, తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో గల సి.డి.పి.ఒ లు, సూపర్ వైజర్స్, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, ఆశా వర్కర్స్, ఐ సి పి ఎస్, ఓ ఎస్ సి స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య కోరల నుండి పుడమిని రక్షించుకోండి...







కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) ఏప్రియల్ 22 :-కాలూష్య కోరల నుండి పుడమిని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతను గుర్తెరిగి సాంప్రదాయ ఇందనాలకు బదు లు పునర్ ఉత్పదక ఇందనాలను వినియోగించాలని ప్రముఖ పర్యావరణవేత్త ప్రొ॥కె.వి.ఎస్.జి.ఎన్.మురళీకృష్ణ పిలుపునిచ్చారు కాకినాడరూరల్ మండలం రమణయ్యపేట గ్రామం ఎ.పి.ఐ.ఐ.సి. ఇండస్ట్రీయల్ ఎస్టేట్ లోగల ఎ.పి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కార్యాలయంలో తూర్పుగోదా వరి జిల్లా పోల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ధరిత్రి రక్షిత సమితి సంయుక్త ఆధ్వర్యం లో ధరిత్రి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ధరిత్రి రక్షిత సమితి సభ్యుడు కృష్ణమోహన్ అద్యక్షత వహించగా పర్యావరణవేత్త పొ॥కె.వి.ఎస్.జి.ఎన్.మురళీ కృష్ణ ముఖ్యఅతిధిగాను ఎ.పి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇ.ఇ. శ్రీరామచంద్రమూర్తి విశిష్ట అతిధిగాను ధరిత్రి రక్షిత సమితి అద్యక్షురాలు సురేఖ గౌరవ అతిధిగా పాల్గొని ధరిత్రి దినోత్సవ ముఖ్యఉదేశ్యని తెలియజేసా రు. ఈకార్యక్రమంలో ఎ.ఇ. ఎ.ఎస్.ఆర్.సి.మూర్తి, ఒ.ఎన్.జి.సి. ప్రతినిధులు, ధరిత్రి రక్షిత సమితి సభ్యులు కృష్ణమోహన్, నరసింగరావు, బాబీ, పి.సి.బి. సభ్యులు ఇండస్ట్రీల ప్రతినిధులు కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలే పరిష్కారమే తనకు ప్రాధాన్యమంటున్న నేత - వేగేశన నరేంద్ర వర్మ రాజు

బాపట్ల (నిజం చెపుతాం)ప్రతి మనిషి అభివృద్ధే నా లక్ష్యం %-% ప్రజల అభీష్టమే నా మార్గం" అని నమ్మే ప్రజానాయకుడు,బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ,మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమం బాపట్ల పట్టణంలోని 3వ వార్డులో పర్యటించి, ప్రజల దైనందిన సమస్యలను నేరుగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అర్హత కలిగిన వారికి తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.పెండింగ్ ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, పంపిణీకి వేగం చేకూర్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు.మురుగు నీటి కాలువలు %ఓ% డ్రైనేజీ వ్యవస్థ: కాలువలు నిండిపోయి సురక్షితంగా ప్రవహించని ప్రాంతాల్లో తక్షణ స్పందనతో శుభ్రపరిచే పనులకు ఆదేశాలిచ్చారు.డ్రైనేజీ సమస్యలు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నందున వెంటనే పరిష్కరించాలని అధికారులకు స్పష్టంగా తెలిపారు.ప్రత్యక్షంగా ప్రజల సమస్యలను విని,తక్షణమే చర్యలు తీసుకునే చొరవ అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు ,మాజీ పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వర్లు , పల్లం జీవన్, ఆంధ్రయ మరియు వివిధ శాఖల అధికారులు,తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలకు తదితరులుపాల్గొన్నారు.









# దగ్గుబాటి పురందేశ్వరి పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన అన్నం సతీష్ ప్రభాకర్



బాపట్ల (నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శ్రీ రాజ్యలక్ష్మి సమేత క్షీర భవనారాయణ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,ఏర్పాటుచేసిన ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో పార్టీ నాయకులతో కలిసి భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్న అన్నం సతీష్ ప్రభాకర్

# ఘనంగా ఇళ్ళపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఏప్రిల్ 22 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం ది 22-04-2025, మంగళవారం , జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇళ్ళపల్లి నందు పాఠశాల వార్షికోత్సవం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెలగల లక్ష్మణ రెడ్డి, ఈస్ట్ వైల్ తూర్పు గోదావరి జిల్లా ఆర్ ఈ టి డి. ఈఈ మరియు తూర్పు గోదావరి జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.వి రమణారావు పాల్గొన్నారు. వీరు తమ సందేశంలో ప్రభుత్వం బడి ఈడు పిల్లలకు కల్పిస్తున్న సదుపాయాలు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లల ప్రతిభ గురించి చెబుతూ అందరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు మరియు మెరిట్ విద్యార్థులకు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ కూటమి నేతలు శ్రీ తణుకు శ్రీధర్, కానాటి అప్పలస్వామి, స్టాఫ్ సెక్రటరీ తమలంపూడి ఈశ్వర రెడ్డి,సీనియర్ ఉపాధ్యాయులు చింతా వీరభద్రరావు, మండలం లోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి,ప్రభాకర రావు,గోపాలకృష్ణ, రాఘవులు, ఉపాధ్యాయులు, మరియు ఇతర పెద్దలు , పిల్లలు , వారి తల్లిదండ్రులు కూడా భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# సూర్యగర్ పథకం కింద ప్రతి ఇంటి మీద సోలార్ ప్యానల్



కాకినాడ, ఏప్రిల్ 22 (నిజం ప్రతినిధి): జిల్లాలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ప్రతి ఇంటి మీద సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి డి అర్ డి ఏ సీ ఆర్ పీ ల కు సూచించారు. మంగళవారం సామర్లకోట టిటిడిసిలో పీఎం సూర్య ఘర్ పై డి అర్ డి ఏ సిఆర్పి లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్మాట్లాడుతూ పి ఎం సూర్యఘర్ పథకం ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో ఒక కిలో వాట్ సామర్థ్యంతో ఏర్పాటు చేసుకో అనే విధంగా చూడాలని అన్నారు . ఒక కిలో వాట్ సామర్థ్యంతో ఏర్పాటు చేసుకొనేందుకు 60, 000 రూ ఖర్చు అవుతుందని అందులో 80 శాతం 48 వేల రూపాయలు బ్యాంకు రుణం మంజూరు చేస్తుందని, మిగిలిన 12,000 రూపాయలు స్త్రీ నిధి నుండి మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో ఉన్న 40, 000 స్వయం సహాయక గ్రూపు లలో ప్రతి ఒక గ్రూపు నుంచి కనీసం ఒక సభ్యురాలు అయినా పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు . పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకున్న నాలుగు సంవత్సరాలలో బ్యాంకు రుణం పూర్తిగా తీరి పోతుందని , నాలుగు సంవత్సరాల తర్వాత ప్రతినెల 750 రూపాయల విలువైన సోలార్ విద్యుత్తును మనం సొంతంగా తయారు చేసుకుని వినియోగించుకోవడం జరుగుతదని ఆయన తెలిపారు. సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్తు వాడకాన్ని తగ్గించి, ప్రకృతి సహజ సిద్దంగా లభించే సోలార్ విద్యుత్ వినియోగం పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈరోజు జిల్లాలో ఉన్న 20 మండలాల నుండి ఒక్కొక్క మండలం నుంచి పది మంది చొప్పున 200 మంది సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరు అయ్యారు. సమావేశంలో ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జి.ప్రసాద్, డీ అర్ డి ఏ పీడీ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ పెద్దాపురం ఈ ఈ , సీఆర్పీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ మూకల దాడిని తీవ్రంగా ఖండించిన మాజీమంత్రి విడదల రజిని

**- గాయపడిన ఉన్నవ ఉపసర్పంచ్ శ్రీధర్‌ను పార్టీనేతలతో కలిసి పరామర్శ..**
**- పార్టీశ్రేణులకు అండగా నిలుస్తామని హామీ..**
**- మాజీసీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికీ తీసుకెళ్లామని భరోసా..**





చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్:22ఎడ్లపాడు మండల పరిధిలోని ఉన్నవ గ్రామ ఉపసర్పంచ్ చాగంటి శ్రీధర్‌పై జరిగిన దాడిని మాజీ మంత్రి విడుదల రజిని తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆమె వైయస్సార్సీపీ నాయకులతో కలిసి ఉన్నవ గ్రామాన్ని సందర్శించి, గాయపడ్డ శ్రీధర్‌ను మరియు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సోమవారం రాత్రి అధికార టీడీపీకి చెందిన కొందరు, ప్రణాళికాబద్ధంగా దాడి చేసి శ్రీధర్‌ను గాయపర్చారని ఆరోపించారు. అధికార టీడీపీ నేతలు పథకం ప్రకారమే అమరావతి పోలీస్‌స్టేషన్‌కు వచ్చేలా చేశారన్నారు. ఉన్నవ గ్రామంలో ఉంటున్న మండెపూడి వాసి సామినేని ధనుంజయరావును తీసుకురావాలని అక్కడి పోలీసులచే కబురు పంపించి, స్టేషన్‌కు రప్పించినట్లు తెలిపారు. స్టేషన్ ఎదుటే 25 మంది దుండగులు ముట్టడి చేసి, శ్రీధర్‌ను గుర్తించి దాడి చేయడమేగాక, అతని కారు అద్దాలను ధ్వంసం చేశారని వివరించారు. దాడిలో గాయపడిన శ్రీధర్ అదేరోజు రాత్రి చిలకలూరిపేటలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందినట్లు చెప్పారు. కేవలం స్థానికంగా జరిగే అక్రమాలపై ఎవరూ ప్రశ్నించకుండా ఉండేందుకు ఇలా తమ పార్టీ వారిపై దాడులకు దిగుతున్నట్లు చెప్పారు. ఈ ఘటనపై పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి, అలాగే పల్నాడు ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం కోసం పోరాడతామని ప్రకటించారు. ఆమె వెంట వైయస్సార్సీపీ మండల అధ్యక్షుడు గంట శంకర్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి, పార్టీ నియోజకవర్గ యువజన అధ్యక్షులు కందుల శ్రీకాంత్, సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారాజు, ఇతర నాయకులు జాజుల శ్రీకాంత్, బింజు సాంబశివరావు, గంటా కిషోర్, వంకధారి పుల్లయ్య, గుత్తావారిపాలెం నాని తదితరులు ఉన్నారు.

# అవగాహన కే పరిమితం అవుతున్న అగ్నిమాపక వారోత్సవాలు








**- తనిఖీలు శూన్యం**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 22:-అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పిఠాపురంలో అగ్నిమాపక సిబ్బంది పట్టణంలోని ప్రధాన కూడలిలోనూ ఎక్కువగా అగ్ని ప్రమాదాలు సంభవించే పెట్రోల్ బంకులు మొదలు వాటిపై అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఏ విధమైన చర్యలు తీసుకోవాలి అని ప్రజలకు అవగాహన కల్పించారు కానీ. పిఠాపురం నడిబొడ్డున జనవాసాల మధ్య హెచ్. పి వెంకట సత్య గ్యాస్ ఏజెన్సీ గోడౌన్ ఉండటమే కాకుండా వారు కనీసం ప్రమాదాలు జరిగేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు కోసం ఉపయోగించే నీటి తొట్టెలను గాని ఇసుకను గాని వారు కనీస భద్రత ప్రమాణాలు పాటించకుండా వారు వ్యవహరిస్తుంటే అధికారులు మాత్రం అగ్నిమాపక వారోత్సవాలు అంటూ ప్రజలకు మాత్రమే అవగాహన కల్పించి ఇటువంటి వాటికి కనీస తనిఖీలు చేయకపోవడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇప్పటికైనా అధికారులు మేల్కొని ఇటువంటి వాటిపై తనిఖీలు నిర్వహించి ప్రజలకే కాకుండా ఇలాంటి వాటిలో కూడా తనిఖీలు చేసి భద్రత ప్రమాణాలు పాటించమని చెబితే బాగుండని ప్రజలు వాపోతున్నారు.

# ఏఎంజి పాఠశాలలో ఘనంగా నిర్వహించిన వార్షికోత్సవ వేడుక...

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)ఏప్రియల్: 22 చిలకలూరిపేట పట్టణంలోని స్థానిక ఏ ఎం జి పాఠశాలలో 22వ తేదీన వార్షికోత్సవ వేడుకలు ఏఎంజి ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఏఎంజీ ఎడ్యుకేషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ రబ్బి పుత్రిన్ పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా యూకేజీ పూర్తి చేసుకుని ఒకటవ తరగతి ప్రైమరీ స్కూల్ కి రాబోతున్న విద్యార్థులకు అలాగే ఐదవ తరగతి పూర్తి చేసుకుని ఆరో తరగతి హైస్కూల్లో ప్రవేశించబోతున్న విద్యార్థులకు స్నాతకోత్సవం నిర్వహించి, ఈ విద్యా సంవత్సరం చదువులలో అత్యుత్తమ ప్రతిభను కనపరచినటువంటి విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెమొంటోస్ మరియు మెడల్స్ బహుకరించటం జరిగింది.ఈ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడలలో జాతీయ స్థాయి,రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న విద్యార్థులను మరియు తల్లిదండ్రులను సత్కరించడం జరిగింది.అలాగే ఐఐటీ ఫౌండేషన్ లో మంచి మార్కులు సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ మరియు మెమొంటోస్ ఇవ్వడం జరిగింది. పదవ తరగతి పూర్తి చేసుకుని ఇంటర్లో మంచి మార్కులు సాధించినటువంటి విద్యార్థులకు కూడా మెడల్స్ ఇచ్చి ఘనంగా సత్కరించారు. విద్యార్థినీ విద్యార్థుల చేత పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది. ఈ వార్షికోత్సవంలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు చక్కగా పాల్గొని కార్యక్రమాలన్నీ తిలకించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంజి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.కృపాదానం కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్ నుంచి పీటర్, డిఐటిసి ప్రిన్సిపాల్ మణిదీపక్ , ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.




# పందలపాక ఉన్నత పాఠశాలలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఏప్రిల్ 22 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భముగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన పాఠశాల వ్యాయామ దర్శకులు పాఠశాల నేషనల్ గ్రీన్ కోర్ కోఆర్డినేటర్ ద్వారంపూడి యువరాజా రెడ్డి సారథ్యంలో ప్రపంచ దరిత్రి దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు పర్యావరణ పరిరక్షణ మీద అవగాహన కల్పించారు అనంతరం పాఠశాలలో ఉన్న వివిధ రకాల మొక్కల పేర్లు ఆ మొక్కకు సంబంధించిన వివరాలు మరియు ఉపయోగాలను ఆన్లైన్ ద్వారా రూపొందించి వాటికి క్యూఆర్ కోడ్లను సిద్ధం చేసి చెట్లకు తగిలించారు ఈ విధానం ద్వారా మొక్క యొక్క ప్రత్యేకతను తెలుసుకోవడానికి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం వల్ల ఆ మొక్క యొక్క పూర్తి వివరాలను పొందవచ్చు అని పాఠశాల ఉపాధ్యాయ ప్రతినిధి సైన్స్ ఉపాధ్యాయులు కర్రీ వీర్రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రకృతిని పరిరక్షించాలని లేకపోతే భవిష్యత్ తరాలు అనేక అవరోధాలను ప్రకృతి విలయాలను చూడాలని తెలిపారు విధిగా మొక్కలు నాటాలని వాటిని సంరక్షించాలని ప్లాస్టిక్ ని నిషేధించి క్లాత్ సంచులను వినియోగించాలని రేడియోధార్మిక పదార్థాలను ఉత్పత్తి చేసే ఎలక్ట్రానిక్ వస్తువులను మితంగా ఉపయోగించాలని నీటి వినియోగము పరిమితంగా ఉపయోగించాలని దానివల్ల ప్రపంచం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కొనాల సత్తిరాజు సభ్యులు గొలుగూరి తాతారెడ్డి సత్తి హరి ప్రసాద్ రెడ్డి చౌదరి ఉపాధ్యాయులు జయ కృష్ణారెడ్డి వల్లిశా రాజేశ్వరి సుగుణ లీల వరలక్ష్మి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు



# వేసవి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని నీటిని పొదుపుగా వాడుకోవాలి

**- మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి**

బాపట్ల (నిజం చెపుతాం)మూర్తి రక్షణ నగర్ వద్దగల బాపట్ల పురపాలక సంఘం మంచినీటి చెరువును మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.వేసవి ఎద్దడి దృష్ట్యా చెరువును మోటార్ల ద్వారా నింపే ప్రక్రియను దగ్గరుండి పరిశీలించారు. కమిషనర్ గారు మాట్లాడుతూ ప్రస్తుత నీటిమట్టం 19 అడుగుల గా ఉందన్నారు రానున్న 4 రోజుల్లో పూర్తిస్థాయి 24 అడుగుల సామర్థ్యాన్ని నింపుతామన్నారు. వేసవి అయినప్పటికీ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ వారి ఆదేశాల సూచనలతో



త్రాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతిరోజు సరఫరా చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా వేసవి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని నీటిని పొదుపుగా ఉపయోగించాలని అన్నారు. వారి వెంట మునిసిపల్ ఇంజనీర్ శ్రీ.ఎస్. ఎస్. కృష్ణారెడ్డి గారు,ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## పేద కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం



**- సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం**
**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 22 : రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని సన్నబియ్యం పంపిణీ నిరుపేదలకు వరంగల్ మారిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన దారకొండ నాగరాజు నివాసంలో గ్రామానికి చెందిన నాయకులతో కలిసి నేలపై కూర్చుని భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించ బడిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి ఇంటర్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించినా మైనార్టీ కళాశాల విద్యార్థులు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 22: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎ.రవి తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపిసి నుండి మచ్చిక సాయి తేజ 984, మొహమ్మద్ సాబీర్ పాషా 963, ఎంపీసీ నుండి ఎస్. వివేక్ 948, ఎండి వసీం అహ్మద్ 945. ప్రథమ సంవత్సరం ఎంపీసీ నుండి ఎండి.రియాన్ 416, జి.రాజ్ కుమార్ 405, బైపిసి నుండి ఎండి.అత్తఉర్రహ్మాన్ 356 సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాజ్ కుమార్ ,శేఖర్ ,సుధాకర్, కృష్ణ, ముస్తఫా, గీతారాణి, వార్డెన్ షేక్ వలి పాషా పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన పట్టణ కమిటీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్



నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి ఏప్రిల్ 22(నిజం న్యూస్)భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా జిల్లా పార్టీ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డిలి గారి ఆదేశానుసారం నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్‌లి గారి అధ్యక్షతన ఈరోజు పూర్తిస్థాయి పట్టణ కమిటీ వేయడానికి ముఖ్య అతిధిగా పట్టణ సంచార ప్రభారిగా లిదుంకదువ్వ రంజిత్ గారు విచ్చేసినారు అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అంటే ఒక క్రమశిక్షణ కలిగినటువంటి పార్టీ సామాన్య కార్యకర్తలు నాయకులుగా ప్రజా ప్రతినిధులుగా చేసేటటువంటి పార్టీ అని పార్టీలో కష్టపడితే ఉన్నతమైన స్థానాలకు చేరచ్చని పార్టీ కోసం పనిచేసి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నర్సంపేటలో కాషాయ జెండా ఎగిరే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు కష్టపడి పార్టీ కోసం పనిచేయాలని విజ్ఞప్తి చేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామ్ చందర్, మాజీ కౌన్సిలర్ గోల్యా నాయక్, సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, శీలం సత్యనారాయణ గౌడ్, దుగ్యాల సమ్మయ్య,జిల్లా మహిళా నాయకురాలు సూత్రపు సరిత పట్టణ మహిళా మోర్చా నాయకురాలు మార్త సంధ్యారాణి, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, ఉపాధ్యక్షులు కొంకీసా విగ్నేష్ గౌడ్, పట్టణ బిజెపి నాయకులు కందికొండ శ్రీనివాస్,పొనుగోటి రవింద్ర చారి, ఠాకూర్ విజయ్ సింగ్, కందగట్ల నాగరాజు, ఠౌటం నిశాంత్, ఠాకూర్ శివాంజన్ సింగ్, వల్లజీ నరేందర్, చేను నరేష్, కాసుల నాగేంద్రబాబు, ముత్యాల శ్రీనివాస్,చిలుక కుమార్, కందికొండ ప్రభాకర్,సామల ప్రవీణ్ కుమార్, తాటికాంతి రవికుమార్,బసికే శోభన్,యువ మోర్చా జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్, తప్పెట్ల సతీష్, రాజేష్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# భూ భారతి చట్టంతో భూమి హక్కులు భద్రంతో పాటు భూ సమస్యలకు సత్వర పరిష్కారం

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ**

జయశంకర్ భూపాలపల్లి, చిట్యాల(నిజం చెపుతాం) ఏప్రిల్ 22 : భూ భారతి చట్టంతో భూమి హక్కులు భద్రంతో పాటు భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.మంగళవారం చిట్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి చట్టం అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు.ముందస్తుగా భూ భారతి చట్టం అమలు, అందులోని అంశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ధరణి స్థానంలో తెచ్చిన భూ భారతి చట్టం రికార్డులలో తప్పులు సవరణకు అవకాశం ఉందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు. దరణిలో అప్పీలు చేయడానికి అవకాశం లేదని సివిల్ కోర్ట్ కు వెళ్లాల్సి ఉండటం వల్ల 10 సంవత్సరాలు ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని స్పష్టం చేశారు. రెవెన్యూ అధికారులు కూడ ఏమి చేయలేకపోయారని, రెవెన్యూ వ్యవస్థకు తీరని కళంకం తెచ్చారని ఆనాడు రైతులు అధికారులపై పెట్రోల్ పోసిన ఘటనలు జరిగాయని అన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో అధికారంలోకి రాగానే రైతుల సమస్యలు పరిష్కారానికి సులభమైన చట్టాన్ని తెస్తామని ప్రకటించారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఈ నెల 14 డా బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున చట్టాన్ని ప్రారంభించామని తెలిపారు. భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడం, వారి నుండి సలహాలు, సూచనలు తీసుకుని చట్టంలో క్రోడీకరించాల్సి క్రోడికరించుటకు జిల్లాలో భూ భారతి చట్టంపై పెద్ద ఎత్తున అవగహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు






తెలిపారు. వచ్చే నెలలో మన జిల్లాలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి భూ భారతి చట్టంపై ప్రజల నుండి సలహాలు, సూచనలు తీసుకోనున్నట్లు తెలిపారు. జూన్ 2 వ తేది నుండి చట్టం అమల్లోకి రానున్నట్లు తెలిపారు. భూమి కలిగిన ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించి ప్రభుత్వం ఇచ్చే అన్ని రాయితీలు, బ్యాంక్ రుణాలు అందించనున్నట్లు తెలిపారు. భూమి ఉన్న ప్రతిఒక్కరికి హక్కులు కల్పిస్తామని అవినీతి రహిత సేవలు అందిస్తామని, ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా సేవలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా అందించనున్నట్లు పేర్కొన్నారు. భూ భారతి చట్టంపై ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలని, ఇందుకోసం భూ భారతి సమాచార కరపత్రాలు ప్రతి ఇంటికి అందించనున్నట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాల ద్వారా కూడా విస్తృతంగా ప్రచారం చేసి రైతులకు చట్టంపై అవగహన కల్పించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. భూ భారతి చట్టంతో రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక. మార్పుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. దరణిలో రూల్స్ ఫ్రేమ్ చేయలేదని కానీ భూ భారతి చట్టంలో రూల్స్ ఫ్రేమ్ చేసారని తెలిపారు. చట్టంలోని అంశాలు ప్రజలకు తెలియాలనే ఉద్దేశ్యంతో మండలస్థాయిలో భూ భారతి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. దరణిలో క్షేత్రస్థాయిలో విచారణకు అవకాశం లేదని, ఈ చట్టంలో విచారణకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. మనిషికి ఆధార్ ఎలా ఉందో భూమికి భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. భూదార్ జారీ వల్ల అన్ని రికార్డులు పకడ్బందీగా భద్రపరచడం జరుగుతుందని అన్నారు. సాదా బైనామా పెద్ద సమస్య అని జూన్ 2, 2014 ముందు కొనుగోలు చేసి సాగులో ఉన్న వారిని ప్రామాణికంగా తీసుకుని మీ సేవ ద్వారా ఆన్లైన్ చేసిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దరణిలో 33 మాడ్యుల్స్ ఉన్నాయని కానీ దరణిలో 6 మాడ్యుల్స్ మాత్రమే ఉన్నాయని, చాలా సులభంగా భూ సమస్యలు పరిష్కారం కొరకు ఈ చట్టం ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, తహసీల్దార్ హేమ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# భూములకు మార్కెట్ రేటు చెల్లించాలి

**- గ్రామసభలో అధికారులతో రైతులు**

మహదేవపూర్(భూపాలపల్లి) ఏప్రిల్ 22 (నిజం చెపుతాం)జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహాదేవపూర్ మండలం, సూరారంలో, రైతు వేదిక వద్ద చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటర్స్ కాలువల కింద భూములు పోయే రైతులతో గ్రామసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక డిప్యూటీ తాసిల్దార్, భూములు పోయే నిర్వాసితుల లిస్టు చదివి వినిపించారు. భూసేకరణ అధికారి మాట్లాడుతూ ఈ లిస్టులో ఇంకెవరైనా పేర్లు రానివారు గాని సర్వే నెంబర్లు, తప్పుడు పడ్డవాళ్ళు, గాని వారు వెంటనే తాసిల్దార్ మాహదేవపూర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రైతులు మాట్లాడుతూ.. రైతులకు ప్రస్తుతం ఉన్న మార్కెట్ రేటు ప్రకారం భూనిర్వాసితులకు చెల్లించాలని, లేని యెడల మేము ప్రభుత్వానికి భూములు ఇవ్వమని అధికారులకు తెలియజేసారు. అదేవిధంగా సూరారం గ్రామ సమీపంలో ఎస్టీ కాలనీ కింద భూములు పోయే వారు మరియు చెరువు దగ్గర ఇండ్ల సమీపము నుండి కాల్వ పోతున్నందున ప్రభుత్వం వెంటనే ఆదుకొని, వారికి ప్రత్యేక స్థలములు చూపి ఇండ్లు మంజూరు చేయాలని ఆ ప్రాంతానికి చెందిన ఎస్టీ మహిళలు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఏప్రిల్ 24 న మాదన్నపేటలో అమరవీరుల సంస్మరణ సభ

**- కరపత్రాలను ఆవిష్కరించిన నాయకులు**
**- ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపు .**
**- మాదన్నపేటలో మాట్లాడుతున్న ఎం సి పి ఐ %ళి%యు%రి%నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి .**

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి ఏప్రిల్ 22(నిజం న్యూస్)పీడిత , తాడిత ప్రజల కోసం ,మనిషిని మనిషి దోపిడి చేసే వ్యవస్థ మార్పు కోసం , దొరల దోపిడి దారులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో అమరులైన వీరులను స్మరిస్తూ ఈ నెల 24న నర్సపేట మండలం , మాదన్నపేట గ్రామంలో సాయంత్రం 6 గంటలకు జరిగే అమరవీరుల సంస్మరణ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంసిపిఐ %ళి%యు%రి% నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి పిలుపునిచ్చారు . మాదన్నపేట లో సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు .వరంగల్ జిల్లాలో ఉప్పెనల ఉధృతమైన ప్రజా పోరాటాలను చూసిన నాటి పాలకవర్గ పార్టీ అయినా కాంగ్రెస్ అండదండలతో భూస్వాములు , ప్రజా కంఠకులు , పీడిత ప్రజా ఉద్యమాలపై కక్ష కట్టి సాగించిన మారణ హోమంలో ఆణిముత్యం లాంటి విప్లవ ముద్దుబిడ్డలు నేలకొరిగారని గుర్తు చేశారు .కష్టజీవుల రాజస్థాపన కోసం రాజీలేని పోరాటాలు నిర్మించి , ఈ దోపిడి రాజ్యం సృష్టించిన అనేక నిర్బంధాలను , దాడులను , పోలీస్ చిత్రహింసలను ఎదుర్కొని సుదీర్ఘ పోరాటాలలో ప్రయాణిస్తూ అనారోగ్యాలతో మరణించిన కామ్రేడ్స్ అందరిని స్మరిస్తూ ఈ సభను నిర్వహిస్తున్నామని ప్రజలు వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు .ఈ సభలో పార్టీ రాష్ట్ర నాయకుల ప్రసంగాలు , ప్రజానాట్యమండలి కళాకారుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు .ఈ సమావేశంలో పార్టీ నాయకులు కేశెట్టి సదానందం , కర్నే సాంబయ్య , అనుమాల రమేష్ ,గుర్రం రవి పాల్గొన్నారు .



# దళితులకు ఇచ్చిన ప్రభుత్వ అసైన్డ్ భూముల అన్యాక్రాంతాన్ని అరికట్టాలి

**- అరూరి కుమార్ కెవిపిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శిలి**

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి ఏప్రిల్ 22 ( నిజం న్యూస్) చెన్నారావుపేట మండల కేంద్రంలో కెవిపిఎస్ (కుల వివక్ష వ్యతిరేక పోరాటం సంఘం) ఆధ్వర్యంలో దళితుల జరుగుతున్న కుల వివక్ష అంటరానితనం దళితుల భూములు ఇండ్లు ఇళ్ల స్థలాల సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది చెన్నారావుపేట మండల కేంద్రంలోని నెంబర్ వన్ కాలనీ మరియు ఇతర దళిత ప్రాంతాలలో నిర్వహించిన సర్వేలో కెవిపిఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరూరి కుమార్ పాల్గొని మాట్లాడుతూ చెన్నరావుపేటలో దళితులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రధానంగా 1971లో దళితులకు కలెక్టివ్ ఫార్మింగ్ సొసైటీ పేరుతో అప్పటి జిల్లా కలెక్టర్ దళిత కుటుంబానికి నాలుగు ఎకరాలు చొప్పున ఇచ్చిన ప్రభుత్వ అసైన్డ్ భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నాయని అందులో ప్రభుత్వ అవసరాల నిమిత్తం కూడా దళితుల నుండి భూమి తీసుకొని ఇప్పటికి వారికి ఎలాంటి ప్రత్యామ్నాయం చూపడం లేదని, ఆ దళిత కుటుంబాలు సంవత్సరాల తరబడి సంబంధిత అధికారుల చుట్టూ తిరిగి తిరిగి ఎవరికి చెప్పుకున్నా ప్రయోజనం లేకపోగా ఎవరికి చెప్పుకోలో తెలవని అయోమయ నిస్సహాయ పరిస్థితిలో ఉన్నారని ఇప్పటికే అలాగే మరికొన్ని దళితులకు ఇచ్చిన భూములలో సర్వే నంబర్లు చూపించకపోవడం దళితులు తీవ్ర ఆందోళన గురవుతున్న పరిస్థితి కాబట్టి దీనిపై తక్షణమే సంబంధిత మండల డివిజన్ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ గారు తక్షణమే స్పందించి ఈ దళితులకు న్యాయం చేయాలని పోరాట సంఘం డిమాండ్ చేస్తున్నది అని లేనిపక్షంలో దళితులను సమీకరించి ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్ చెన్నారావుపేట మండల నాయకులు ఎర్ర సాయి చంద్, పోచయ్య శంకర్ నిర్మల భూపాల్ రెడ్డి రమేష్ అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.




# భూపాలపల్లిలో అగ్ని వీర్ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 22: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులు, సికింద్రాబాద్లోని ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన అర్హులైన యువకుల కోసం2025-26 సంవత్సరానికి సంబంధించి అగ్నివీర్ నియామక డ్రైవ్ నిర్వహించబడనుందని జిల్లా యువజనమరియు క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు తెలియజేసారు. అగ్నిపథ్ పథకంలో భాగంగా వివిధ విభాగాల్లో అగ్ని వీర్ నియామకానికి ఆర్మీ ఆన్లైన్ లో దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ నియామకాల్లో అగ్ని వీర్ జనరల్ డ్యూట్, అగ్ని వీర్ టెక్నికల్, అగ్ని వీర్ క్లర్క్,స్టోర్ కీపర్, టెక్నికల్ అగ్ని వీర్ ట్రేడ్ మెన్ వర్గాల్లో నియామకాలు జరగనున్నాయి. అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ దరఖాస్తుల గడువు 2025 మార్చి 12 నుండి 2025 ఏప్రిల్ 25 వరకు పొడిగించబడిందని అన్నారు. మరింత పూర్తిసమాచారం కొరకు అభ్యర్థులు ఆర్మీ వెబ్ సైటు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.జాయిన్ఇండియన్ఆర్మీ.ఎన్ఐసి.ఇన్ నుసందర్శించి, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు కోరారు. మరిన్ని వివరాల కోసం ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం, సికింద్రాబాద్ ఫోన్ నెం. 040 27740205 చేసి సంప్రదించగలరని తెలియజేశారు.



# మంత్రి సీతక్కకు టీఎన్జీవో ఉద్యోగుల సంఘం డైరీ అందించిన ఉద్యోగులు




ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్22 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:టిఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు ఆధ్వర్యంలో మంత్రి డాక్టర్ ధనసరి అనసూ య సీతక్కని ములుగు క్యాంప్ ఆఫీస్నందుమర్యాదపూర్వకంగా కలిసి టీఎన్జీవోస్ యూనియన్ డైరీ అందచేయడం జరిగింది. అదేవిధంగా అంగన్వాడి టీచర్లు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలనుపరిష్కరించాలని, మే నెలలో వేసవి సెలవులు మంజూరు చేస్తూ సర్కులర్ జారీ చేయాలని, టి హెచ్ ఆర్ అమలు చేయాలని వినతి పత్రం అందజేయడం రిగింది.మంత్రిసానుకూలంగా స్పందించి తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఎన్జివోస్ యూనియన్ ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, ఉపాధ్యక్షులు గడ్డం రమాదేవి, జాయింట్ సెక్రెటరీ వి.ఉదయ్ కుమార్ రెడ్డి, పబ్లిసిటీ సెక్రెటరీ ఎం.పరం సింగ్, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత, పుట్టా దేవిక, దేవకి, రోజా రాణి మొదలగువారు పాల్గొన్నారు.

# సొంతగూటికి చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో**



గూడూరు ప్రతినిధి ఏప్రిల్ 22 నిజం చెబుతాం గూడూరు మండలం దామరవంచ గ్రామ లో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ సొంత గూటికి చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మాధవ పెద్ది ప్రతిప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన దారం భరత్ భూర్క పాపయ్య ఊకె సమయ్య అల్లెం ప్రశాంత్ కొట్టెం ప్రశాంత్ దారం శ్రవణ్ అల్లెం సందీప్ చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు. గడీల రమేష్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు. సనుప సుదర్శన్ బంగారి సుధాకర్ జక్క స్వామి దారం జానీ పబ్బోజు రాజు అల్లం మల్లయ్య రాజు ఊకె క్రిష్ణ గుడిమెట్టల రమేష్ సురేందర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బలగాల ముట్టడిని తక్షణమే ఆపాలి...

**- మావోయిస్టులతో శాంతి చర్చలకు అవకాశమివ్వాలి:**
**- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22,( నిజం న్యూస్).మహబూబాబాద్ జిల్లా నుండి సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో, సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ మాట్లాడుతూ, ములుగు జిల్లా వాజేడు-వెంకటాపురం పరిధిలోని కర్రెగుట్టను మావోయిస్టు అగ్రనేత హిడ్మా కోసం చుట్టుముట్టిన కేంద్ర బలగాల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. "ఇప్పటికైనా కేంద్రం ఈ సైనిక దాడులను నిలిపి వేయాలి. మావోయిస్టులు శాంతి చర్చల వైపు సంభావనలను పరిశీలిస్తున్న తరుణంలో ఇటువంటి అప్రకటిత దాడులు శాంతి ప్రక్రియను నాశనం చేస్తాయి," అని అశోక్ స్పష్టం చేశారు. కాల్పుల విరమణకు చొరవ చూపించాల్సిన సమయంలో ప్రభుత్వమే శాంతికి అడ్డుగోడలా మారడం బాధాకరమన్నారు.బిఆదివాసీల భూములను కార్పొరేట్ మాఫియాకు అప్పగించొద్దు.బిఖనిజ సంపద దోపిడీపై ఘాటుగా స్పందించిన అశోక్ పత్రికా ప్రకటనలో అశోక్ మాట్లాడుతూ, "మధ్యభారతదేశంలో ఉన్న ఖనిజాలను వెలికితీయడాన్ని నెపంగా తీసుకొని, కార్పొరేట్ సంస్థలకు ఆదివాసీ భూములను అప్పగించేందుకు కేంద్రం కుట్రలు చేస్తోంది. ఆదివాసీలను అడవుల నుంచి బలవంతంగా తరిమివేసి, వారి జీవితాలను నాశనం చేస్తున్నది," అన్నారు. ఆదివాసీలు నిత్యం దోపిడీ, అన్యాయానికి గురవుతున్నారని, వారిని రక్షించాల్సిన ప్రభుత్వమే కార్పొరేట్ శక్తులకు వంతపాడుతోంది. ఇది అణచివేతపై నిర్మితమైన ప్రభుత్వ విధానానికి నిదర్శనమని అశోక్ పేర్కొన్నారు.-"మా గూడెం %-% మా రాజ్యం": స్వయం పాలన కోసం ఆదివాసీల ఉద్యమంబిఆదివాసీ చట్టాల అమలుకు గళమెత్తిన అశోక్.అశోక్ మాట్లాడుతూ, "ఛత్తీస్‌గఢ్, బస్తర్, అబూజ్మడ్, చర్ల వంటి ప్రాంతాల్లో ఆదివాసీలు 'మా గూడెం %-% మా రాజ్యం' అనే నినాదంతో తమ హక్కుల కోసం ఉద్యమిస్తున్నారు. వారు స్వయం పాలన కోసం పోరాటం చేస్తున్నారు. ఇది ఏ పార్టీకి చెందిన ఉద్యమం కాదు, ఇది ప్రజల జీవన సమరమే." 1/70 చట్టం, పెసా 2006 అటవీ హక్కుల చట్టం, భూరియా కమిషన్ సిఫారసులు వంటి చట్టాలను ప్రభుత్వం అమలు చేయకుండా, కార్పొరేట్ లాబీలకు లోబడి ఆదివాసీల హక్కులను తొక్కుతోంది అని ఆయన విమర్శించారు.- ఆదివాసీలపై అప్రకటిత యుద్ధం వద్దు.ఉక్కుపాద పాలనను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్"కేంద్ర ప్రభుత్వం మోడీ-షా కగార్ పేరుతో ఆదివాసీలపై అప్రకటిత యుద్ధం నడిపిస్తోంది. ఇది ఫాసిస్టు విధానాలకు ప్రతీక. ఈ దేశపు మూలవాసులైన ఆదివాసీలను ఉక్కుపాదంతో అణచివేయడం అన్యాయమేకాదు, రాజ్యాంగానికి కూడా విరుద్ధం," అని అశోక్ హెచ్చరించారు. ఆదివాసీలు కుల, మత విద్వేషాలకు దూరంగా ఉన్న వారు, శాంతియుతంగా జీవించే వారు. అలాంటి వారిపై సాయుధ దాడులు చేయడం ప్రభుత్వం అమానవీయ మానసికతకు నిదర్శనమని అన్నారు. "వారు ఈ దేశ సంపదను కాపాడే వారు. వారిని పాలించాల్సిన బాధ్యత కేంద్రానికిఉంది,అణచివేయాల్సిన అవసరం లేదు," అని స్పష్టంచేశారు.

# సింగరేణిలో కార్పొరేట్ విద్య విధానం ఏర్పాటు ఏఐటీయూసీ కృషి ఫలితమే

**- కార్మికుల పిల్లలు సెంట్రల్ సెలబస్ విధానం ను సద్వినియోగం చేసుకోవాలి**
**- కార్మికుల హక్కుల కోసం ఏఐటియుసి నిరంతర పోరాటం: ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఏప్రిల్ 22: సింగరేణి లో కార్మికుల పిల్లలకు కార్పొరేట్ సెంట్రల్ సెలబస్ విద్య విధానం అమలు ఏఐటీయూసీ గుర్తింపు సంఘం కృషి ఫలితమేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరివి రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడారు.గుర్తింపు సంఘం కార్మికుల పిల్లల ఉన్నత చదువుల అమలు కోసం స్ట్రక్చర్ మీటింగ్లో చైర్మన్, డైరెక్టర్ ప తో చర్చించడం జరిగిందని, సింగరేణి పాఠశాలల్లో కార్మికుల పిల్లలు చదవడం లేదని, లక్షలు పెట్టి కార్పొరేట్ స్థాయి విద్యను అభ్యసిస్తున్నారని, కార్మికుల ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు సింగరేణి యాజమాన్యం తోగుర్తింపు సంఘంగా యాజమాన్యంతో చర్చించి సింగరేణి కార్మిక పిల్లలకు సెంట్రల్ సెలబస్ ఏర్పాటు చేయడం జరిగిందని, సిబిఎస్ఈ సిలబస్ కార్మికుల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొదటగా ఆర్జి 1, 2, 3 లో ఈ సిలబస్ ఒకటి నుండి 8 తరగతుల వరకు యాజమాన్యం అవకాశం కల్పించిందని ఆ తరువాత 9, 10 తరగతి లకు సెంట్రల్ విద్య ప్రారంభమవుతుందని తెలిపారు. శ్రీరాంపూర్, భూపాలపల్లి, మణుగూరు కొత్తగూడెం, సీబీఎస్ఈ సిలబస్ కోసం కొత్త స్కూళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్ని ఏరియాలలో కార్మికుల పిల్లల చదువుల కోసం సెంట్రల్ సిలబస్ పాఠశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్మికుల పిల్లల మెరిట్ స్కాలర్షిప్ అమలు జరుగుతుందని, బదిలీ వర్కర్ పదాన్ని రద్దుచేసి వారి డిసిగ్నేషన్ జనరల్ అసిస్టెంట్ గా ఏర్పాటు కాబోతుందని దాంతో 16 వేల మంది కార్మికుల డిసిగ్నేషన్ మారుతుంది అన్నారు. అట్లాగే క్యాంటీన్లో ఫుడ్ నాణ్యత లోపం గా ఉందని అండర్ గ్రౌండ్ మైన్స్ లో సింగరేణి యాజమాన్యం క్యాంటీన్లు నడపాలని, మైనింగ్ స్టాఫ్ కు సూటబుల్ ఉద్యోగం ఇవ్వాలని 2018 నుండి డిస్మిస్, మారు పేర్లు విషయంలో లీగల్ సమస్యలు ఉన్నాయని ఆ విషయాన్ని త్వరగా పరిష్కరించాలని గుర్తింపు సంఘంగా యాజమాన్యాన్ని కోరడం జరిగిందని, సింగరేణిలో హెల్పర్ విధానం అమలు చేయాలని




అనేక కార్మిక సమస్యలపై గుర్తింపు సంఘంగా చర్చించడం జరిగిందని త్వరలోనే ఒక్కొక్క హామీని నెరవేర్చే దిశగా గుర్తింపు సంఘం ప్రయత్నం జరుగుతుందని, త్వరలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, కాంట్రాక్ట్ కార్మికుల ఇన్చార్జ్ నూకల చంద్రమౌళి, ఏఐటీయూసీ నాయకులు సప్ప కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలి

**- మంత్రి సీతక్క.**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్22 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలోనే ములుగు జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం హర్షించదగ్గ విషయమని, విద్యార్థినీ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జరిగిన సమావేశంలో మంత్రి ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా కలెక్టర్ తో పాటు విద్యాశాఖ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి



మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను అందించడంతో పాటు కంప్యూటర్ పై అవగాహన కల్పించడానికి అన్ని పాఠశాలలకు కంప్యూటర్లను మంజూరు చేయడం జరిగిందని, పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా నూతన విద్య బోధనను అందించడం జరుగుతున్నదని అన్నారు. విద్యను బోధించే ఉపాధ్యాయులు విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్, గంజాయి, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండే విధంగా అవగాహన కల్పించాలని, పిల్లల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేయాలని అన్నారు. విద్యలో రాణించినప్పుడే బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని తెలిపారు.

# జిల్లా విద్యాశాఖలో మండల స్థాయి జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్ల ఎంపిక

**- జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని.**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్22 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో :తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకుల వారి ఉత్తర్వుల ప్రకారము జిల్లాలో పనిచేస్తున్న మండల పరిషత్, జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలల, తెలంగాణ మోడల్ పాఠశాలల, రెసిడెన్షియల్ పాఠశాలల నుండి ఆసక్తి కలిగిన ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం, గెజిటెడ్ హెడ్మాస్టర్ ల నుండి మండల స్థాయి మరియు జిల్లాస్థాయి రిసోర్స్ పర్సన్ ల గా పనిచేయుటకు ఆసక్తి కలిగిన ఉపాధ్యాయుల నుండి అప్లికేషన్లను ఈనెల 24వ తేదీ వరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో స్వీకరించబడును అని జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని ఒక ప్రకటనలో తెలిపారు . జిల్లాలో గుణాత్మక విద్య అమలు చేయుటకు, ఉపాధ్యాయులకు అందించు శిక్షణలకు ఈ రిసోర్సు పర్సన్ లను వినియోగించుకోవడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో



ఇంటర్వ్యూ మరియు డెమో ద్వారా వీరిని ఎంపిక చేసి, ఎంపిక చేయబడిన జాబితాను ఎస్సీఈఆర్టీ తెలంగాణకు ఈ నెల 28వ తేదీ లోపల అందించనున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. కావున ఆసక్తి కలిగిన తెలుగు మీడియం, ఆంగ్ల మీడియం ఉర్దూమీడియంఉపాధ్యాయులు నిర్దేశించబడిన



అప్లికేషన్ ఫారం ద్వారా అప్లై చేసుకోవాలని వారు తెలిపారు. ఇతర సమాచారం కోసం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

# రానున్న మేడారం మహా జాతరకు శ్వాస్వత పనులు చెయ్యాలి

**- మంత్రి సీతక్క.**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్22 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:వచ్చే సంవత్సరం ఫిబ్రవరి మాసంలో జరిగే మేడారం మహా జాతర వచ్చే భక్తుల సౌకర్యార్థం చేపట్టే పనులు శ్వాస్వత%శీ%గా నిలిచేలా పనులు పూర్తి చేయాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మహా జాతరకు ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం 145 కోట్ల రూపాయలను కేటాయించనున్నదని తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధ్యక్షతన 2026 సంవత్సరంలో జరగనున్న మేడారం మహా జాతరను పురస్కరించుకొని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు చేపట్టనున్న పనులను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో లాగా జాతరకు రెండు నెలల ముందు పనులు ప్రారంభించి హడావుడిగా పనులు పూర్తి చేయకుండా కనీసం ఆరు నెలల సమయం తీసుకుని పూర్తి నాణ్యత పనులు ముగించాలని సూచించారు. వచ్చే సంవత్సరంలో మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర తో పాటు గోదావరి పుష్కరాలు నిర్వహించడం



జరుగుతుందని, రెండు పెద్ద పండుగలను పురస్కరించుకొని అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. కుంభమేళ తరహాలో జరుగుతున్న శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేయడానికి కృషి చేయాలని, గత మహా జాతర సందర్భంగా మిగిలి ఉన్న 50 కోట్ల రూపాయలను రానున్న మహా జాతరకు వినియోగిస్తామని తెలిపారు. గద్దెల పరిసర ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా జంపన్న వాగుపై ఐదు కోట్ల రూపాయలతో పెద్దలు పిల్లలు సేద తీర్చుకోవడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలని, ప్రణాళిక బద్ధంగా శాశ్వత పనులు చెయ్యాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులకు అవసరము కానున్న పనులను ముందుగానే గుర్తించి సంబంధిత అధికారులు అంచనాలు తయారు చేయాలని, మహా జాతర సందర్భంగా రైతులకు అవగాహన నిర్వహించాలని అన్నారు. జాతర సందర్భంగా త్రాగునీటి సమస్య, మరుగుదొడ్ల సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత జాతరలో మేడారంలో జరిగిన ఇబ్బందులను సీసీ కెమెరాల పుటేజీల చూసి తద్వారా మేడారం లో ఏర్పాటు చేసి పనులను గుర్తించాలని, జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ గతంలో జరిగిన మేడారం మహా జాతర సందర్భంగా పనిచేసిన అధికారులు ఇప్పటికీ జిల్లాలో పనిచేస్తున్నారని, వారి అనుభవాలను పరిగణలోకి తీసుకొని రానున్న మహా జాతరను విజయవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. పలు శాఖల ద్వారా చేపట్టనున్న పనులను గుర్తించి అంచనాలను తయారు చేస్తామని, గతంలో జరిగిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ములుగు డిఎస్పి రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఎఫ్ డి ఓ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ రాజతోత్సవ సభ సక్సెస్ చేయాలి

**- ఏదుల మండల కమిటీ టిఆర్ఎస్ పార్టీ**

ఏదుల మండలం రిపోర్టర్ 22 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25 వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ లో నిర్వహిస్తున్న రజతోత్సవ సభ లో భాగంగా వనపర్తి జిల్లా ఏదుల మండలం కేంద్రంలో వనపర్తి జిల్లా అభివృద్ధి ప్రదాత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు వాల్ పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఏదుల మండల కేంద్రానికి సంబంధించిన అన్ని గ్రామాల నాయకులు పాల్గొనడం జరిగింది. అందరూ మాట్లాడుతూ వరంగల్ సభను జయప్రదం చేయాల్సిందిగా టిఆర్ఎస్ శ్రేణులకు పిలుపు ఇవ్వడం జరిగింది.



## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల





### -అత్యుత్తమ ఫలితాలు సాధించడం పై స్థానికంగా హర్షం

తొర్రూరు ఏప్రిల్ 22(నిజం చెప్పుతాం)ఇంటర్ ఫలితాల్లో స్థానిక శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాల సత్తా చాటింది. ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు.ఎమ్మెల్టి ప్రథమ సంవత్సరంలో గాయాల సౌమ్య 483/500 మార్కులు సాధించగా, ఎం పి హెచ్ డబ్ల్యు ఫస్ట్ ఇయర్ లో మిడతపల్లి రమ 473 , ద్వితీయ సంవత్సరంలో బాధావత్ మమత 920 మార్కులు సాధించారు. ఎమ్మెల్టీ ప్రథమ సంవత్సరంలో వల్లాల వర్షిత 462, ద్వితీయ సంవత్సరంలో జలగం అశ్విని 809, ఎంపీహెచ్ డబ్ల్యూ ప్రథమ సంవత్సరంలో బాధావతు అనూష 449, ఇస్లావత్ అనూష 436, బానోతు రాజేశ్వరి 435, బానోతు నందిని 429, రమావత్ మౌనిక 429 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో బాదావత్ మమత 920, హెచ్చు వైష్ణవి 900, శివరాత్రి స్రవంతి 889, జెల్ల భవ్య శ్రీ 885 మార్కులతో సత్తా చాటారు. ఈటి ద్వితీయ సంవత్సరంలో తలారి చరణ్ 808 మార్కులు సాధించారు.ఓవరాల్ గా కళాశాల 87 శాతం ఉత్తీర్ణత సాధించి ఉత్తమంగా నిలిచింది.విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. విద్యార్థులను కళాశాల మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ జాటోత్ రమేష్, వైస్ ప్రిన్సిపాల్ అశోక్, డైరెక్టర్లు మచ్చ సాగర్, భూక్యా శ్రీను లు అభినందించింది.

## ఇంటర్ ఫలితాల్లో తొర్రూరు విద్యార్థికి రాష్ట్రస్థాయి ర్యాంకు




తొర్రూరు ఏప్రిల్ 22 ( నిజం చెప్పుతాం) ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో తొర్రూర్ కు చెందిన గడల రామ్ చరణ్ రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించాడు. హనుమకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న రామ్ చరణ్ మంగళవారం తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను గడల రామ్ చరణ్ 436 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించాడు. అదేవిధంగా ఇంటర్ ఫలితాల్లో ప్రతిభా జూనియర్ కళాశాల చెందిన పలువురు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయదుందుభి మ్రోగించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను ఎం అంజలి అనే విద్యార్థిని 466 మార్కులు, బి శరణ్య మోలి 464 మార్కులు, జి కీర్తన 452 మార్కులు, బి దీపిక, ఎం అభినవ్ అమృత 461 మార్కులు, బి హాసిని 460 మార్కులు సాధించారు. అదేవిధంగా సిఇసి విభాగంలో దియా మండల్ 469 మార్కులు సాధించారు. కాగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఆర్ వైష్ణవి 986 మార్కులు 983 మార్కులు ఎం సోనియా 981 మార్కులు బైపిసి విభాగంలో ప్రియాంక బౌమిక్ 967 మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల డైరెక్టర్లు కేఎల్ఎన్ ఆచార్య, కే సత్యనారాయణ రెడ్డి , శ్రవణ్ రావు, తిరుపతి తదితరులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి తమ కళాశాల ప్రత్యేకతను మరోసారి చాటిచెప్పిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్




### - ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్22 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా స్టాపర్:పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఐటిడిఏ ఏటూరు నాగారం కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు.

# భూ భారతి చట్టంతో రైతుకు మేలు...

### - ధరణి పేరుతో రైతులను దగా చేసిన గత పాలకులు. మంత్రి సీతక్క.





ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్22 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:గత పాలకులు ధరణి పేరుతో రాష్ట్రంలోని రైతులందరినీ దగా చేశారని, అప్పటి అధికార పార్టీ నాయకులు లక్షలాది ఎకరాల భూమి పేరుతో కోట్లాది రూపాయలు దిగమింగారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం మంగపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో అదనపు కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలసి భూ భారతి చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల సమస్యలను పరిష్కరించడం కోసం ఎవరి భూమి వారికి చెందే విధంగా పట్టాలు అందజేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టారని, గతంలోని ధరణి పోర్టల్ కారణంగా రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. 50 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు అందకపోవడంతో వారికి ఎలాంటి లబ్ధి చేకూరలేదని, నేడు నిజమైన రైతులకు పట్టాలు అందజేసి ప్రభుత్వ ఫలాలు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గ్రామాలలోని భూ సమస్యలు స్థానిక తాహసిల్దార్ తో పరిష్కారం కానిపక్షంలో ఆర్డిఓ, కలెక్టర్, సీసీఎల్ఏ ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, భూముల విషయంలో రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని అన్నారు. గత పది సంవత్సరాలుగా నిరుపేద రైతులకు ఒక్క ఎకరం భూమి సైతం అప్పటి పాలకులు ఇవ్వలేదని, నేటి ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. వివిధ రకాల సమస్యలున్న భూములను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం మంగపేట మండల పరిధి లోని 38 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముబారాక్ లబ్ధిదారులకు చెక్కులను మంత్రి అందచేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, మండల ప్రత్యేక అధికారి శ్రీధర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, తహసిల్దార్ రవీందర్, ఎం పి డి ఓ భద్రు నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి చేరాలు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారాక్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# భానుడి ప్రతాపానికి మహిళా రైతు మృతి...

### - ఘటన స్థలానికి చేరుకొని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



తొర్రూరు ఏప్రిల్ 22(నిజం చెప్పుతాం)మండలం లోని చర్లపాలెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఓ మహిళ రైతు వడదెబ్బకు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. నూతనంగా తొర్రూరు పి ఎస్ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, చర్లపాలెం గ్రామానికి చెందిన హనుమండ్ల ప్రేమలత భర్త వెంకట్రామ, నర్సింహారెడ్డి రెడ్డి అనే మహిళ రైతు, సోమవారం, ఆమె ధాన్యాన్ని, ఎండలో, ఆరబెడుతున్న, సందర్భంలో, సుమారు ఒంటిగంట సమయంలో, తీవ్ర భానుడి ప్రభావం మూలంగా, వడదెబ్బకు గురై అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఈ ఘటనను తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని, మహిళా రైతు మృతికి, కారణమైన విషయాలను తోటి రైతులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, వడదెబ్బకు గురై మహిళా రైతు మృతి చెందడం చాలా బాధాకరమని, ఇలాంటి ఘటనలు జరగకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, నీడకు ఉండాలని, చల్లని పానీయాలను, ఓ ఆర్ ఎస్ లాంటి డిఐడి, వాటర్ ను, సేవించాలని, ఆమె తెలిపారు. మృతురాలి కుటుంబానికి, ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని, ఆ కుటుంబానికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలు ఉంటాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, గంజి విజయ్ పాల్ రెడ్డి, విద్యాసంస్థల చైర్మన్, హనుమండ్ల దేవేందర్ రెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, కందాడి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం 2025 లోని ప్రతి అంశాన్ని ప్రజలందరూ అవగాహన చేసుకోవాలి






### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 22 (నిజం చెపుతాం) గత ప్రభుత్వం 18 లక్షల ఎకరాల భూమిని మాయం చేసి తీసుకొచ్చిన మాయదారి ధరణి చట్టాన్ని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బంగాళ ఖాతంలో వేయడం జరిగిందని, ధరణి స్థానంలో రైతులకు మేలు చేసే రైతు పక్షపాతి అయిన భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.మంగళవారం గోపాల్ పేట, రేవల్లి , ఎదుల మండల రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం - 2025 అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి చట్టం ద్వారా ఏర్పడిన సమస్యలు ఏమిటి, భూ భారతి చట్టం వల్ల కలగనున్న లాభాలు ఏమిటి అనేది తెలుసుకోవడానికి ప్రతి మండలంలో రైతులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ధరణి చట్టం ప్రకారం తహసిల్దార్ ఒకసారి రిజిస్ట్రేషన్ చేస్తే అందులో తప్పులు ఉన్నా, ఏ సమస్య ఉన్న తిరిగి సరి చేసేందుకు తహసీల్దార్ కు గానీ, ఆర్డీఓ లేదా కలెక్టర్ కు సైతం అధికారం లేకుండా ఉండేదని గుర్తు చేశారు. అన్నదమ్ముల మధ్య గొడవలు ఏర్పడ్డాయని, సమస్యల పరిష్కారానికి సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని, అయినప్పటికీ చాలా సమస్యలు పరిష్కారం కాకుండా ఉండిపోయాయన్నారు. ఇలాంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపిస్తూ భూ భారతి చట్టం తీసుకురావడం జరిగింది. సమస్యలు ఉంటే ఆర్డీఓ, కలెక్టర్ కు అప్పీల్ చేసుకునే రెండెంచెల అప్పీల్ వ్యవస్థ భూ భారతి చట్టంలో కల్పించడం చాలా కీలకమన్నారు.భూ సమస్యల పరిష్కారానికి గతంలో వెయ్యి రూపాయలు చలానా కట్టి సివిల్ కోర్టులో కేసు పెట్టాల్సి వచ్చేదని, ఇప్పుడు ఒక్క రూపాయి కట్టకుండా, అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఏ చర్య తీసుకోకుంటే ఆటోమేటిక్ గా పరిష్కారం అయిపోతుందని తెలిపారు.భూ సమస్యలు, సర్వే చేయడానికి త్వరలో 1000 మంది సర్వేయర్ల నియామకం చేపట్టడం జరుగుతుందని, అదేవిధంగా మరో 600 మంది ప్రైవేట్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి సేవలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ అధికారుల పై నిందలు మోపి వి.ఆర్. ఓ వ్యవస్థను రద్దు చేసిందని, భూ భారతి చట్టం ప్రకారం తిరిగి రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. గ్రామాల్లో సలహా కమిటీ ఏర్పాటు చేసి రైతుల భూ సమస్యలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం చేయడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాలో తిరిగి అసైన్డ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అసైన్డ్ సమస్యల పరిష్కారానికి శాసన సభ్యులు చైర్మన్ గా వ్యవహరిస్తారని తద్వారా సమస్యలు పరిష్కరించుకునేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక 26 లక్షల మంది రైతులకు రూ. 2.00 లక్షల వరకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. పేదలు అందరికీ సన్న బియ్యం ఉచితంగా అందించాలనే ఉద్దేశ్యంతో 3.10 కోట్ల మందికి రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి వనపర్తి జిల్లాలో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ను మంజూరు చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా విశ్రాంత ఐ.ఏ.ఎస్. మురళి సలహాలు సూచనల మేరకు ప్రతి మండల కేంద్రంలో రూ . 5 కోట్ల వ్యయంతో అన్ని మౌలిక సదుపాయాలతో పాఠశాల నిర్మించి బస్సులు ఇచ్చి చుట్టు పక్కల గ్రామాల నుంచి విద్యార్థులను తరలించి విద్యాభ్యాసం చేయించడం జరుగుతుందన్నారు.యాసంగిలో పండించిన ప్రతి గింజను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని, తాలు, మట్టి ఎక్కువగా లేకుండా ఉండేందుకు కోత యంత్రాలకు ఆర్.పి.యం 19-20 పెట్టీ కోతలు చేపట్టాలని సూచించారు.ప్రతి గ్రామానికి, మండలానికి మంచి రోడ్లు వేసుకొని జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన వారు గరిష్టంగా 600చదరపు అడుగులో మాత్రమే ఇల్లు నిర్మించుకోవాలని అప్పుడే బిల్లు పడుతుందన్నారు. లేనిపక్షంలో పేద ప్రజలు అనవసరంగా అప్పుల బారిన పడిపోతారని సూచించారు.అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రభుత్వం ఏదైనా కొత్త చట్టం తీసుకువచ్చినపుడు అందులోని ప్రతి అంశాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉంటుందన్నారు. సమస్యలు వచ్చి న్యాయ వ్యవస్థకు వెళ్ళాక చట్టంలో ఉన్న అంశం నాకు తెలియదు అనిచెప్పడానికి వీలు లేదన్నారు.

# వరంగల్ రాజతోత్సవ సభ సక్సెస్ చేయాలి



**- ఏదుల మండల కమిటీ టిఆర్ఎస్ పార్టీ**

ఏదుల మండలం రిపోర్టర్ 22 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25 వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ లో నిర్వహిస్తున్న రజతోత్సవ సభ లో భాగంగా వనపర్తి జిల్లా ఏదుల మండలం కేంద్రంలో వనపర్తి జిల్లా అభివృద్ధి ప్రదాత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు వాల్ పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఏదుల మండల కేంద్రానికి సంబంధించిన అన్ని గ్రామాల నాయకులు పాల్గొనడం జరిగింది. అందరూ మాట్లాడుతూ వరంగల్ సభను జయప్రదం చేయాల్సిందిగా టిఆర్ఎస్ శ్రేణులకు పిలుపు ఇవ్వడం జరిగింది.

# మృతురాలుకి నివాళులు అర్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 22 (నిజం చెపుతాం) పెద్దమందడి వాస్తవ్యుల కొత్త ప్రతాప్ రెడ్డి సతీమణి కీ" శె కొత్త వరలక్ష్మి కొద్ది రోజులుగా అనారోగ్యంతో వుండి మరణించడం జరిగింది . ఇట్టి విషయం తెలుసుకొని వనపర్తి పట్టణం 9వ వార్డులో వున్న వారి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.మాజీ మంత్రి వెంట రైతు సమితి అధ్యక్షుడు నరసింహ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి



తుంగతుర్తి ఏప్రిల్ 22 నిజం చెపుతాం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసిన జర్నలిస్టులకు ఇండ్ల పంపిణీలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డీజే ఆఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓరిగంటి శ్రీనివాస్ ,జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఎటువంటి జీతభత్యాలు లేకుండా ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రభుత్వ అధికారుల చేత పనులు చేస్తూ, జీవనాలు సాధిస్తున్నారు. దీనితో జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పెద్ద మనసుతో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో జర్నలిస్టు కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు రాష్ట్ర జిల్లా లోని జర్నలిస్ట్ సంఘాలు ముందుకు వచ్చి జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు లబ్ధి చేకూరే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో డీజే ఎఫ్ మండల జర్నలిస్టులు పోలేపాక రామచంద్రు ఇరుగు సైదులు ఉండగాని రాము రామకృష్ణ షేక్ దస్తగిరి కొండగడుపుల ఉమేష్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ నారాయణ ఇంటర్ ఫస్ట్ ఇయర్ ప్రభంజనం...




మిర్యాలగూడ ఏప్రిల్ 22 నిజం చెపుతాం న్యూస్: మిర్యాలగూడ నారాయణ ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు ప్రభంజనం 470 మార్కుల గాను 467 మార్కులు వచ్చి ప్రభంజనం సృష్టించారు. విద్యార్థులను కళాశాల డిన్ శ్రీనివాస్ రెడ్డి, ఏటీఎం దొంతి రెడ్డి కర్ణాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి అభినందించారు.

# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర...

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్.**

వెల్దండ (నిజం చెపుతాం )ఏప్రిల్ 22:వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లో భాగంగా కుప్పగండ్ల మరియు చౌదర్ పల్లి, రాఘాయిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ పాలనలో నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు శిలాఫలకాలు భూమి పూజలకే పరిమితమయ్యాయి అని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి నాయకత్వంలో ప్రతి మారుమూల గిరిజన తండాలతో పాటు గ్రామాలలో అనేక అభివృద్ధి పనులను ప్రారంభించడమే కాకుండా సాగు,తాగు నీరందించే అపర భగీరథ ప్రయత్నం కల్వకుర్తి నియోజక వర్గంలో కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.బిఆర్ఎస్, బిజెపి పార్టీల ద్వంద వైఖరి వల్ల



కల్వకుర్తి అభివృద్ధి నిర్వీర్యం అయ్యిందని ఆయన ఆరోపించారు.మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలుచేస్తూ సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో సమగ్రాభివృద్ధి వైపు ప్రజలను నడిపిస్తున్నారని ఆయన తెలిపారు.స్వాతంత్ర్య, గణతంత్ర పునాదుల, విధానాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కృషి చేస్తుందని ఆయన తెలిపారుఅనంతరం అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, లక్ష్మణ్ నాయక్, శ్రీను నాయక్, చందర్ నాయక్, రమేష్ ముదిరాజ్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ రాములు యాదవ్, రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొబ్బల వెంకటయ్య, జగన్, రమేష్ గౌడ్, శివరాజ్ గౌడ్, కొండల్ యాదవ్, చంద్రశేఖర్, చందు నాయక్, శ్రీధర్, మహేందర్ రెడ్డి, శ్రీశైలం, శంషిద్దిన్, చాంద్ పాషా, చెన్నయ్య గౌడ్, శ్రీను, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి తో 30 రోజుల్లో భూ సమస్యల పరిష్కారం

**- భూధార్ కార్డుల మంజూరితో రెవిన్యూ చట్టంలో నూతన ఒరవడి**
**- గ్రామస్థాయిలోనే భూ సమస్యల పరిష్కారం**
**- 1000 మంది సర్వేయర్ల తో పాటు విఆర్ఓ ల నియామకం**
**- భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మేఘారెడ్డి**





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 22 (నిజం చెపుతాం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టంతో భూ సంబంధిత సమస్యలు 30 రోజుల్లో పరిష్కారం అవుతాయాని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.ప్రతి రైతు భూమికి భూ దార్ కార్డులను ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్డులో భూమి కి సంభందించిన అన్ని వివరాలు నిక్షిప్తమై ఉంటాయన్నారు.మంగళవారం గోపాల్ పేట, రేవల్లి, ఏదుల మండలాలలో భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహనా కార్యక్రమానికి అయన హాజరై మాట్లాడారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో భూ సమస్యలను పరిష్కరించకపోగా 18 లక్షల ఎకరాలకు సంబంధించిన భూ దస్త్రాలను మాయం చేసి కాజేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు అదే వీటిని ప్రశ్నించిన రైతులపై కేసులు బనయించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నేడు అలాంటి ఇబ్బంది ఏమీ లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వీఆర్వో వ్యవస్థ గ్రామాలలో భూ ఆక్రమణలకు పాల్పడేందుకు ఇబ్బందులు అవుతాయని గ్రహించిన గత పాలకులు విఆర్ఓ వ్యవస్థను రద్దు చేయడం జరిగిందన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించబోతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నిరుపేదలు సైతం ఎమ్మెల్యే ఎంపీ ముఖ్యమంత్రి మంత్రులు తినే భోజనాన్ని తినాలన్న ఉద్దేశంతో ప్రతి ఇంటికి సన్నబియ్యం పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో నేడు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు.గ్రామస్థాయిలోని నిరుపేద విద్యార్థులకు సైతం ఉన్నత విద్యను అందించేందుకు ప్రతి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్బులను నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అన్నదాతలు పండించిన వరి పంటను చివరికించే వరకు కొనుగోలు చేసేందుకు ప్రతి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని దళారుల మాటలు నమ్మకుండా కొనుగోలు కేంద్రాలలోనే వారి ధాన్యాన్ని విక్రయించాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జాయింట్ కలెక్టర్ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఆయా మండలాల తాసిల్దారులు, గోపాల్పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్యసిల్లారెడ్డి రేవల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పర్వతాలు, శివన్న సురేష్ గౌడ్, సురేందర్, సుఖేందర్ రెడ్డి, జానకి రాముడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యంతో సహపంక్తి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే..





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 22 (నిజం చెపుతాం)రేవల్లి మండల కేంద్రంలో దళిత వాడలో సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిలు.రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, జిల్లా కలెక్టర్లు, తినే సన్న బియ్యం భోజనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ అందించాలన్న సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం రేవల్లి మండల కేంద్రానికి చెందిన దళితుడు కుంటోళ్ల బాలయ్య ఇంట్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆర్డీవో సుబ్రహ్మణ్యం తాసిల్దార్ లక్ష్మీదేవి, డి పి ఆర్ ఓ సీతారాం గార్లు బాలయ్య కుటుంబ సభ్యులతో కలిసి సన్నబియ్యంతో సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి రేషన్ బియ్యం ఎలా ఉన్నాయంటూ వివరాలను అడిగి తెలుసుకున్నారు.గతంలో రేషన్ దుకాణాల్లో పంపిణీ చేసే దొడ్డు బియ్యాన్ని తినలేక పోయే వాళ్ళమని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో ఇస్తున్న సన్నబియ్యం ఎంతో బాగున్నాయని కుటుంబంలోని వృద్ధులు, చిన్నపిల్లలు, సైతం ఎంతో ఇష్టంగా తింటున్నారని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్యశీల రెడ్డి రేవల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పర్వతాలు, సురేష్ గౌడ్, రాములు రాజయ్య వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెంపటి పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



తుంగతుర్తి ఏప్రిల్ 22 నిజం చెపుతాంమండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంపటిలో మంగళవారం నిర్వహించిన.. పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనర్సమ్మ గారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.... ఇట్టి కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు మంచి మంచి దేశభక్తి పాటలకు,జానపద పాటలకు, డాన్సులు..వేశారు రాణి రుద్రమదేవి, ఝాన్సీలక్ష్మీబాయి వంటి చారిత్రక పాత్రలనుఏకపాత్రాభినయం ద్వారా పోషించి ఆలోచింపజేశారు అలాగే సోది చెబుతాం,మాయల మాంత్రికుడు, ప్లాస్టిక్ భూతం, చాకలి ఐలమ్మ వంటి.. నాటికలను అద్భుతంగా ప్రదర్శించి ఆశ్చర్యపరిచారు,అలరించారు..అనంతరంప్రధానోపాధ్యాయురాలు వెంకట్రామ్నర్సమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో, ఉచిత దుస్తులు ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామని, నాణ్యమైన విద్య అందుతుందని, దానికోసం ప్రత్యేక కృషి చేస్తున్నామని, ఉన్నత అర్హతలు గల ఉపాధ్యాయులు పాఠశాలలో బోధిస్తున్నారని, వివిధ రకాల ప్రవేశ పరీక్షలకు తరగతుల వారిగా తర్ఫీదునిస్తున్నామని, ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో క్రీడా పాఠశాల,గురుకుల,సైనిక పాఠశాల, ఆదర్శ పాఠశాలలో సీట్లు సాధిస్తున్నామని అన్నారు విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలని, క్రమశిక్షణతో రాణించిపాఠశాల పేరు ప్రఖ్యాతలను..రాష్ట్రస్థాయిలో ఇనుమడింప చేయాలని,విద్య, క్రీడలు,ఇతర రంగాలలో రాణిస్తేనే గుర్తింపు లభిస్తుందని , పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకున్న పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు సాంస్కృతిక కార్యక్రమాలలోప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలను, షీల్డ్ లను అందజేశారు.. పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మల్లెపాక రవీందర్ వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన నాటికలకు,పాటలకు కొరియోగ్రఫీ చేసినందుకు గాను ప్రధానోపాధ్యాయురాలు గారు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి వారికృషిని కొనియాడారు, ఈ సాంస్కృతిక కార్యక్రమాలలో ఉపాధ్యాయుడుమల్లెపాక రవీందర్ వేసిన తూర్పు కొండల సూర్యుడు.. అనే జానపద నృత్యం ఎంతగానో ఆకర్షించింది, ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది,పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ఆర్థికంగా సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారుఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య,మల్లెపాక రవీందర్, గట్టు మాధవి, బండారు భవాని, నిమ్మనబోయిన నవీన, జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రం, మాలోతు కృష్ణ, గుండ్ల ఆంజనేయులు, వాలంటీర్లు శీలోజు రమాదేవి అబ్బగాని మంజులలు పాల్గొన్నారు..

# నేరేడుచర్ల స్పంధన జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో...

**- ఉత్తమ మార్కులు సాధించిన బండా పూజిత 965/1000.**
**- ఇంటర్ ఫలితాల్లో స్పందన విద్యార్థుల ప్రతిభ.**



నేరేడుచర్ల ఏప్రిల్, 22/నిజం చెపుతాం న్యూస్: ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని స్పందన జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి మంచి ర్యాంకులను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ యడవెల్లి వెంకట్ రెడ్డి, కరస్పాండెంట్ కట్టా ప్రవీణ్ కుమార్ రెడ్డి లు మంగళవారం తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో బండా పూజిత 865/1000, ఎదుళ్ల సాయి 953/1000, మొదటి సంవత్సరం బైపీసీలో జి. నిశ్విత 425/440, ఎంపీసీలో కొండా పార్థు 157/ 470, వైష్ణవి 544/470, మనుశ్రీ 430/470, సిద్దు 425/470, రమావత్ కార్తీక్ 408/470 మంది నాలుగు వందలకు పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల బృందం అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బడిబాట కార్యక్రమం

**- నిర్వహిస్తున్న జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు.**
**- ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య**



నేరేడుచర్ల, ఏప్రిల్ 22(నిజం చెపుతాం న్యూస్):ప్రభుత్వ పాఠశాలలోనే పైసా ఖర్చు లేకుండా నాణ్యమైన విద్య అందుతుందని నేరేడుచర్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో ముందస్తు బడిబాట కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ మీ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు నాణ్యమైన విద్య, డిజిటల్ తరగతుల నిర్వహణతో పాటు విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్నం రుచికరమైన భోజనం ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు, రషీద్, జాన్, జానకిరాములు, వెంకటేశ్వరరావు, శౌరి, అన్నపూర్ణ, నరసింహారావు, మాధవి, నాగమణి, వెంకటేశ్వర్లు, బాలు, శ్రీనివాస్ రెడ్డి, సరస్వతి, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

# సీ.పీ.ఐ. ఎం.ఎల్.మాస్ లైన్ ఆవిర్భావ దినోత్సవం



నేరేడుచర్ల, ఏప్రిల్ 22(నిజం చెపుతాం న్యూస్): సీపీఐ ఎంఎల్ మాస్లైన్ పార్టీ 56వ ఆవిర్భావ దినోత్స వేడుకలను మంగళవారం నేరేడుచర్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపార్టీ డివిజన్ కార్యదర్శి పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. పేద ప్రజల పక్షాన సీపీఐ ఎంఎల్ మాస్లైన్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీయుసీఐ జిల్లా అధ్యక్షుడు సయ్యద హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, రైతు కూలీ సంఘం నాయకులు అంబటి బిక్షం, పిఓడబ్ల్యూ జిల్లా నాయకులు చందనబోయిన లక్ష్మీ, వేమునూరి పావని, ఉపాధ్యక్షులు సయ్యద్ రేష్మా, నాయకులు నాగుల్, సైదులు, రజాక్, నాగేంద్ర, సుమలత, లక్ష్మీ తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడా కార్యక్రమాలు




గరుడైపల్లి ఏప్రిల్ 22 (నిజం చెపుతాం) అంగన్వాడీ సెంటర్ గడ్డిపల్లి గ్రామంలో పోషన్ పక్వాడ సెలబ్రేషన్ ను కృషి విజ్ఞాన కేంద్రం – గృహ విజ్ఞాన శాస్త్రవేత్త శ్రీమతి ఎన్. సుగంధి అంగన్వాడీ టీచర్స్, గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లల తల్లులు, పిల్లలతో జరుపుకున్నారు. మంగళవారం రోజు జరిగిన ఈ కార్యక్రమంలో పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి మన ఆహారంలో చిరుధాన్యాల ఏ విధంగా తీసుకోవాలి అనే విషయాన్ని కూడా తెలియజేశారు. మరియు పెరటి తోటల యొక్క ప్రాముఖ్యతను తెలియసేసి మన ఇండ్లలో కూరగాయలను పెంచుకుని ఉపయోగించటం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని ఖర్చును కూడా తగ్గించుకోవచ్చని తెలిపారు. మనకు కావలసిన సూక్ష్మ పోషకాలు, విటమిన్స్, మినరల్స్ కురగాయలలో ఎక్కువగా ఉంటాయని కూరగాయలను ఇంట్లో పెంచుకుని తినటం ద్వారా వాటి లోపాలను తగ్గించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో 25 మంది గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లల తల్లులు, పిల్లలు మరియు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# గరిడేపల్లి మండల పాఠశాలల సమీక్ష సమావేశం



గరిడేపల్లి ఏప్రిల్ 22 (నిజం చెపుతాం) 2024-25 విద్యా సంవత్సరం సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న గరిడేపల్లి మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ , యంఎన్ఓ కె.కనకయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎం. సువర్ణ, డి. నాగమణి ఇట్టి కార్యక్రమంలో, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు సి. ఆర్.పి. ఆర్ రామకృష్ణ, ఏ అశోక్ కుమార్, వెంకటేశ్వర్లు, రాములు, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో స్టేట్ ర్యాంకులు సాధించిన ఎన్ ఆర్ ఎస్ కాలేజ్

**- మొదటి బ్యాచ్ లోనే స్టేట్ ర్యాంకులు సాధించిన సంస్థ-**

కోదాడ, ఏప్రిల్ 22 (నిజం చెపుతాం)కోదాడ మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎం పీ సీ విభాగంలో కొమ్మినేని సంతోష్, పీ. అమృత సుధ వర్షిణి లు 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. అదే విధంగా కాలేజ్ కు చెందిన ఎల్. రక్షిత, శరణ్య లు 467 లు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించారు. అదే విధంగా కాలేజ్ కు చెందిన హర్షిత, ప్రాచీ లు 465, యశశ్విని, సౌజన్య, జస్వంత్ లు 464, బీ. గణేష్ 463, దీక్షిత 462, సింధు శ్రీ , శ్రీజిత 461, ప్రలేక్య 460 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. అదే విధంగా ఇంటర్ సెకండ్ ఇయర్ ఎం పీ సీ విభాగంలో కే. గాయత్రి 988 , ప్రవల్లిక రెడ్డి లు 987 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి లో ర్యాంకులు సాధించారు బైపీసీ విభాగంలో పీ. పల్లవి 986 సాధించి స్టేట్ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ యర్రమాసు మనోహర్ రెడ్డి, కరెస్పాడెంట్ వేణుగోపాల్ రావు, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య లు మాట్లాడుతూ తమ కాలేజ్ స్థాపించిన రెండు సంవత్సరాలలోనే ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ లలో తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారన్నారు. అదే విధంగా జేఈఈ మెయిన్స్ ఫలితాలలో జాతీయ స్థాయిలో 207, 1450 ర్యాంకులను సాధించారని ఈ విజయాలు తమకు గర్వకారణమని తెలిపారు. తమ అధ్యాపకుల కృషి, అంకితభావం, విద్యార్థుల పట్టుదలతో ఈ విజయం సాధ్యమైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యంతో పాటు వైస్ ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ (జీ వీ),క్యాంపస్ ఇన్చార్జి పీ. యెన్. ఆర్, లెక్చరర్లు, సిబ్బంది అభినందించారు.

# బి.ఆర్.ఎస్.పార్టీ రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి

**- హుజూర్నగర్ నియోజకవర్గ బీ.ఆర్.ఎస్. పార్టీ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి.**




నేరేడుచర్ల ఏప్రిల్, 22/ నిజం చెపుతాం న్యూస్: ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు గ్రామాల నుంచి భారీగా తరలిరావాలని హుజూర్నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహా రెడ్డి అన్నారు. మంగళవారం నేరేడుచర్లలో చలో వరంగల్ వాల్ రైటింగ్ను వ్రాసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సభకు తెలంగాణ రాష్ట్రంను సాధించడంతో పాటు పది సంవత్సరాల పాటు దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్గా నిలిపిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ ప్రముఖులందరూ హాజరవుతున్నందున బీఆర్ఎస్ పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్ బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీదర్, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ళ జయబాబు, ఉపాధ్యక్షులు వస్కుల సుదర్శన్, బొడ్డుపల్లి సుందరయ్య, రాపోలు నవీన్, ఇంజమూరి రాజేష్, పల్లెపంగు నాగరాజు, జెట్టి వెంకన్న, హుస్సేన్, కొణతం చిన్న లచ్చిరెడ్డి, వినాయకరావు, దొంపాటి బిక్మారెడ్డి, మర్రు శ్రీను, సైదులు, చిట్యాల శ్రీను, భరత్ తదితరులు ఉన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు ఎడవెల్లి అనంత రెడ్డికి

**- పి.ఆర్.టి.యు.శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం.**




నేరేడుచర్ల, ఏప్రిల్ 22(నిజం చెపుతాం న్యూస్ : నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామపురం ఎంపీపీఎస్ పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న ఎడవెల్లి అనంతరెడ్డి అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యంకు బదిలీపై వెళ్తుండగా మంగళవారం పీఆర్టీయు ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలవాలతో సత్కరించారు. అనంతరం ఆయనకు రిలీవింగ్ ఆడర్ను ఎంఈవో సత్యనారాయణ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయు నాయకులు చల్లా ప్రభాకర్ రెడ్డి, మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి, కట్టా శ్రీనివాస్ రెడ్డి, కందిమల్ల సైదులు, రమావత్ దీప్లానాయక్, శ్రీధర్, వెంకటరెడ్డి, సంధ్యారాణి, స్వాతి, అంజయ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా హుజూర్ నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు జన్మదిన వేడుకలు



నేరేడుచర్ల ఏప్రిల్, 22(నిజం చెపుతాం న్యూస్): హుజూర్నగర్ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు జన్మదినం సందర్భంగా మంగళవారం నేరేడుచర్ల పట్టణంలో మజ్జిగ, పెరుగు అన్నం పంపిణీ%ొ% హుజూర్నగర్ నియోజక వర్గం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు, హుజూర్ నగర్ జనసేన పార్టీ ఇంచార్జ్ అయిన సరికొప్పుల నాగేశ్వర రావు గ జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు, ఆ పార్టీ కార్యకర్తలు ఎంతో ఘనంగా నిర్వహించారు.. నేరేడుచర్ల మెయిన్ రోడ్డులో మజ్జిగ పంపిణీ, పెరుగు అన్నం పంపిణీ చేశారు దాని తదనంతరం టపాసులు కాలుస్తూ కేక్ కట్ చేయడం జరిగింది.. వివిధ పార్టీల నాయకులు, ప్రజలు, స్థానికులు, జనసైనికులు, జనసేన కార్యకర్తలు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిమానులు అందరూ ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సరికొప్పుల నాగేశ్వర రావు , కొమ్మరాజు శ్రీను, అంజి, గోపాల్, మచ్చ పవన్ కళ్యాణ్, రవి, నాగార్జున, ఇస్మాక్, కోటేశ్వర రావు,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ఫర్నిచర్ అందించిన పూర్వ విద్యార్థులు..

**- బీరువా ,10 కుర్చీల అందజేత**




గరిడేపల్లి ఏప్రిల్ 22 (నిజం చెపుతాం)గరిడేపల్లి మండల కేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాల 1999 -2000 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు బీరువాను, కుర్చీలను బహుకరించారు. మంగళవారం రోజు మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు ఛత్రు నాయక్ కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పూర్వ విద్యార్థి వారు చదువుకున్న పాఠశాలకు వారికి తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సహాయం చేసిన వారు అవుతారని గుర్తు చేశారు.1999-2000 బ్యాచ్ విద్యార్థులు చేసిన సహకారాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరి కొంతమంది ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం పూర్వ విద్యార్థులు బాల సైదులు, మాతంగి గోపి బాబు మాట్లాడుతూ చదివిన పాఠశాలకు ఏదో ఒక విధంగా సహాయం అందించాలని ఉద్దేశం తో స్నేహితుల మంతా కలిసి ఫర్నిచర్ ను అందించామన్నారు. రానున్న రోజుల్లో పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులుగా మా అందరి సహకారం ఉంటుందని గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి బుచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, పూర్వ విద్యార్థులు వై .బాల సైదులు మాతంగి గోపి బాబు , వీరాంజనేయులు, వేణుగోపాల్, బి బి జానీ, షేక్ నజీర్, గొడుగు సైదులు, సుకన్య, సోని, శాంతకుమారి రజిని, ఇందిరా, క్రైక, మమత సరస్వతి, నాగమణి, పావని నాగయ్య, నాగరాజు నాగజ్యోతి, విజయ సింహారెడ్డి ఉమామహేశ్వర్, రామాంజనేయులు ఉన్నారు..

# బూరుగడ్డ దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేక కార్యక్రమం



హుజూర్ నగర్ ఏప్రిల్ 22 నిజం చెపుతాం న్యూస్ బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయంలో క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి" వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమమును ఈరోజు 22-04-2025 మంగళవారం సమయము ఉదయం 9-00 గంటలకు జరిగినది, ఈ కార్యక్రమానికి సహకరించిన వారు:- మంచాల శ్రీధర్ ధర్మపత్ని కవిత దంపతులు,ఈ కార్యక్రమంలో:- ఆలయ చైర్మన్ యరగాని గురువయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్. వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబేల్లి హనుమంతరావు. మేరిగా కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, మరియు వెంకటేశ్వర్లు. సతీష్. రమేషు. ప్రశాంత్. అనసూర్యమ్మ. ముడుంబై లక్ష్మి,అరుణమ్మ. కామేశ్వరి. సోమమ్మ. మరియు లిఆలయ సిబ్బందిఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# హుజూర్ నగర్ గురుకుల మైనార్టీ కళాశాల లో ఇంటర్లో మంచి మార్కులు సాధించి న విద్యార్థులు





హుజూర్ నగర్ ఏప్రిల్ 22 నిజం చెపుతా న్యూస్ ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల %ల% కళాశాల హుజూర్ నగర్ కళాశాలలో సీసీ -మొదటి సంవత్సరంలో బలుపునూరి మధుప్రియ486/500 మార్కులతో ప్రథమ స్తానంలో , షేక్ అఫ్రీన్ 469/500 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు అదేవిధంగా ఎమ్మెస్సీమొదటి సంవత్సరంలో 407/500మార్కులతో గొల్లగోపు కావేరి ప్రథమ స్థానంలో 388/500మార్కులతో మీసాల ఝాన్సీ రాణి ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించారు.ద్వితీయ సంవత్సరంలో సీఈసీరెండవ సంవత్సరంలో షేక్ నాజియ 906/1000 మార్కులతో ప్రథమ స్తానంలో మరియు కొలుకులపల్లి నందిని 878/1000 ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించారు అదేవిధంగా ఎం ఈసిద్వితీయ సంవత్సరంలో దేశబోయిన మహేశ్వరి 907/1000 మార్కులతో ప్రథమ స్థానంలో మరియు మాలోతు అంజలి 879/1000 మార్కులతో ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించారు మొదటి సంవత్సరంలో 42/43 అండ్ రెండవ సంవత్సరంలో48/48 పాస్ అయ్యారు ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు

# సొసైటీ ఇసుక ర్యాంప్ లో ఆదివాసీలకు ఉపాధి కల్పించాలి

**- ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప. రాజు**



భద్రాచలం ఏప్రిల్ 22 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చర్ల మండలంలోని ఇటీవల మంజూరైన సొసైటీ ఇసుక ర్యాంప్ ల్లో ఆదివాసీ ప్రజలకు ఉపాధి కల్పించాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప.రాజు డిమాండ్ చేశారు.ఇందులో బాగంగా మంగళవారం తేది 22-04-2025న పత్రిక ప్రకటన విడుదల చేశారు.5వ షెడ్యూల్లో పీసా చట్టం ఉల్లంఘన అవుతుందని ఇందుకు బాధ్యులు అధికారులు పాలకులు అని విమర్శించారు.సొసైటిల పేరిట మంజూరైన ఇసుక ర్యాంపుల్లో అధికార పార్టీ నాయకులకు ఏం పని అని నిలదీశారు.దీనికి భద్రాచలం ఐటిడిఏ పీఓ, భద్రాద్రి జిల్లా కలెక్టర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు? పీసా చట్టాలను అతిక్రమించి ర్యాంపులు తెచ్చుకుందే కాకుండా వాటిని సిక్రెట్గా మొదలు పెట్టడం ఏంటని ప్రశ్నించారు? ఈ విషయమై భద్రాచలం ఎమ్మెల్యే స్పందించాలన్నారు?లేని యెడల స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పాడానికి ఆదివాసీ సమాజం సిద్ధంగా ఉందన్నారు? ఆదివాసీ ఎమ్మెల్యే అయ్యి ఉండి ఆదివాసీల పొట్టకొట్టే వారి పక్షాన మాట్లాడడం ఏంటని ప్రశ్నించారు? నిజంగా ఎమ్మెల్యేకు ఆదివాసీ ప్రజల ఉపాధికి అభివృద్ధి మీద ధ్యాస ఉంటే నిన్న అనగా తేది 21-04-2025న భద్రాచలం కేంద్రంగా ఇసుక రైజింగ్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారని జరుగుతున్న ప్రచారానికి సమాధానం చెప్పాలన్నారు? ఆదివాసీ చట్టాల ఉల్లంఘన యథేచ్ఛగా జరుగుతుంటే ఆదివాసీ ఎమ్మెల్యే అయ్యి ఉండి ఏం చేస్తున్నారని మండి పడ్డారు? ఇప్పటికైనా సొసైటీ ఇసుక ర్యాంప్ గుట్టు విప్పి, ఆదివాసీ ప్రజలకు ఉపాధి కల్పించకపోతే తేది 23న చర్ల వచ్చే ఎమ్మెల్యే,జిల్లా అధికారులను అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై.. రైతులకు అవగాహన సదస్సు

**- తహసిల్దార్ ఎం శ్రీనివాస్**



చర్ల ఏప్రిల్ 22 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టంపై నందీశ్వరుడి పుస్పావతి కళాభవన్ లో బుధవారం మండలంలోని రైతులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ ఎం శ్రీనివాస్ తెలిపారు ఈ సదస్సుకు భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు జిల్లా కలెక్టర్.వి.జితేష్ పాటిల్ ముఖ్యఅతిథిగా హాజర్ కానున్నట్లు తెలిపారు. సదస్సులో భూభారతి చట్టం 20 25 యొక్క ముఖ్య ఉద్దేశం చట్టం యొక్క విధానాలను రైతులకు వివరించడం జరుగుతుందని తెలిపారు ఈ సదస్సుకు మండల ప్రజలు రైతులు అధికారులు. పాత్రికేయులు. అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



బోనకల్, ఏప్రిల్ 22. నిజం చెపుతాం: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక , విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మండల పరిధిలోని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను గోవిందపురం గ్రామానికి చెందిన దుంతుపోయిన రామయ్య కి మాజీ సర్పంచ్ ఉమ్మనేనీ బాబు , కళ్యాణపు నాగేశ్వరరావు చేతులు చేతులు మీదగా 33,000 చెక్కు అందజేయడం జరిగింది, ఈసందర్భంగా చెక్కులను అందుకున్న లబ్ధిదారులు లిఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేసినారు, ఈ కార్యక్రమంలో సాధం కొండల్, ఆదుర్ మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు,

# ప్రభుత్వ పథకాలు పతీ పేద కుటుంబానికి దక్కాలి..



భద్రాచలం ఏప్రిల్ 22 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దళిత ప్రజా సంఘం ముఖ్య కార్యకర్త ల సమావేశం ఏ ఎం సి కాలనీ నందు నిర్వహించడం ఈ సమావేశాన్ని ఉద్దేశించి దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజ్ మాట్లాడుతూ. భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు దక్కటం లేదని, ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వం వచ్చిన పేద ప్రజలను ఆదుకుంటామని హామీలు ఇవ్వడం తప్పవారిజీవితాల్లోవెలుగునిచ్చింది లేదని దుయ్యబట్టారు.ప్రతి పేద కుటుంబానికి భూమి,విద్య, ఉద్యోగం, కల్పించాల్సిన నైతిక బాధ్యత ప్రభుత్వానికి ఉందని, అది రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని అన్నారు. అర్హులైన నిరు పేదలకు ఇల్లు దక్కటం లేదు అని, గ్రామపంచాయతీ అధికారుల నుండి జిల్లా కలెక్టర్ వరకు, స్థానిక ప్రజా ప్రతినిధి నుండి ఎమ్మెల్యే ఎంపీ ,మంత్రి వరకు తమ గోడు దరఖాస్తుల రూపంలో పెట్టుకున్న దరఖాస్తులు బుట్ట దాకలు అవుతున్నాయి తప్ప నిరుపేదలను పట్టించుకునే పరిస్థితి ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు లేదని కనిపిస్తుందని అన్నారు. భద్రాచల పట్టణంలో నివసిస్తున్న అనేక మంది నిరుపేద కుటుంబాలు రోజు కూలీలు దొరక్క, అద్దెల కట్టలేక అనేక అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వఅధికారులు ,ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా ఆలోచించి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేదా ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చి ఆదుకోవాలని కోరారు. పక్షంలో దళిత ప్రజా సంఘం ఆధ్వర్యంలో ఎంతటి త్యాగాలకైనా సిద్ధమని హెచ్చరించారు. ఈ సమావేశంలో దళిత ప్రజా సంఘం నాయకులు శాంతి రాజు, సామేలు, రామకృష్ణ, శ్యామ్,చిన్ని, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో స్టేట్ ర్యాంకులు సాధించిన ప్రతిభా విద్యార్థులు




కల్లూరు ఏప్రిల్ 22 (నిజం న్యూస్) తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకటించిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభా జూనియర్ కళాశాల కల్లూరు విద్యార్థినీ విద్యార్థులు స్టేట్ రేకులు సాధించి మరోసారి విజయకేతనం ఎగరవేసి మాకు మేమే సాటి అని నిరూపించుకున్నారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం విభాగంలో శిరసాని నవదీప్ 991/1000 స్టేట్ ర్యాంక్, పాలెం రమ్య స్ఫూర్తి 990/1000 స్టేట్ ర్యాంక్, కత్తి మహేశ్వరి 984/1000 స్టేట్ ర్యాంక్, ద్వితీయ సంవత్సరం బైపిసి ఇంగ్లీష్ మీడియం విభాగంలో గంగదేవుల వర్షిణి 986/1000 స్టేట్ ర్యాంక్ , కోట శరణ్య 867/1000, ద్వితీయ సంవత్సరం సిఇసి విభాగంలో కంచపోగు గోపీచంద్ 845/1000, మొదటి సంవత్సరం ఎంపీసీ అనుమాల శ్రీ కావ్య 456/470, జాలా కృష్ణవంశీ 449/470, రమణ శశిధర్ 445/470, బైపిసి విభాగంలో దారా మార్టిన్ విద్యా రాజ్ 421/440, చింతపల్లి ప్రియాంక 418/440, సీఇసీ విభాగంలో పోతురాజు నిహారిక 475/500, పోతురాజు సుష్మ 467/500 పైన వివరించిన విధంగా స్టేట్ ర్యాంకులు సాధించారని ప్రతిభ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గుడిపుడి నాగేశ్వరరావు ఒక ప్రకటనలు తెలియజేశారు. స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను వారి యొక్క తల్లిదండ్రులను ఇలాంటి ఫలితాలను సాధించడానికి తోడ్పాటు అందించిన వారందరినీ ప్రతిభ ఎడ్యుకేషనల్ సోసైటీ సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ లక్కినేని రఘు, ప్రతిభ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ విద్యావేత్త లక్కినేని ప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గుడిపుడి నాగేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్. ప్రసాద్ రావు, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

# అత్యధిక మార్కులు సాధించిన కార్తీక్‌కు మాజీ జెడ్పిటిసి బానోతు కొండ సన్మానం

**- ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చక్కగా చదువుకోవాలి**



బోనకల్ , ఏప్రిల్ 22 , నిజం చెపుతాం:బోనకల్ మండల కేంద్రానికి చెందిన బానోతు మురళి పార్వతి దంపతుల కుమారుడు బానోతు కార్తీక్ ఇంటర్ ఫస్టియర్లో 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ర్యాంకు సాధించాడు. మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ఇంటర్ ఫలితాలు విడుదల చేసింది. ఈ సందర్భంగా బోనకల్ మండల మాజీ జడ్పిటిసి బానోతు కొండ కార్తీక్ కు శాలువా కప్పి, సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కొండ మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించడం చాలా సంతోషాన్ని కలిగించిందని, పేద కుటుంబంలో పుట్టిన కార్తిక్ మంచి మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ర్యాంకు సాధించడం తల్లిదండ్రులకే కాకుండా సంత గ్రామానికి కూడా మంచి పేరు తీసుకురావడం అభినందనీయం అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం సాధించి కుటుంబానికి అండదండగా నిలవాలని కొండ కోరారు. కార్తీక్ ను ఆదర్శంగా తీసుకుని మిగతా విద్యార్థులు చక్కగా చదువుకోవాలని కొండ కోరారు. కార్తీక్ ను సన్మానించి అభినందనలు తెలిపిన వారిలో బాదావత్ హుస్సేన్, గుగులోతు నాగేశ్వరరావు, భూక్య సైదా (గురా) గోలోతు శ్రీను, వెన్నబోయిన వెంకటేశ్వరరావు, బాదావత్ గాంగు, బానోత్ గోపి, బాదావత్ తరుణ్, బోడ కృష్ణ, గోపి, శీతాలు తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

# లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో సంచలన ఫలితాలు..



## - ఇంటర్మీడియట్ ఫలితాలలో చరిత్ర సృష్టించిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు...

భద్రాచలం ఏప్రిల్ 22 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో సంచలన ఫలితాలు నమోదయ్యాయి ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో లిటిల్ లవర్స్ విద్యార్థినీ విద్యార్థులు చరిత్ర సృష్టించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కనివిని ఎరుగని మార్కులను సాధించారు. మంగళవారం ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన పరీక్ష ఫలితాలలో ఎంపీసీ విభాగంలో ఎండి తబస్సుమ్ 993/1000 జి జ్యోత్స్న ప్రియ 993/1000 కొవ్వూరి జాహ్నవి ప్రియ 991/1000 మార్కులు సాధించి చరిత్ర సృష్టించగా బి మోక్షిత 990/1000 అదేవిధంగా బైపీసీ విభాగంలో బి గ్లోరీ 992 /1000 మార్కులతో సంచలనాలను సృష్టించగా మొదటి సంవత్సరం ఫలితాలలో సైతం లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన భువన్ 468/470 ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయి ర్యాంకును కైవసం చేసుకోగా బైపీసీ విద్యార్థిని అయిన బిట్ల హాసిని 438/440 మార్కులతో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకును కైవసం చేసుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కనివిని ఎరగని స్థాయిలో మార్కులు సాధించిన లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలను పలువురు విద్యావేత్తలు మేధావులు అభినందిస్తున్నారు.ఉత్తమ విద్యా బోధన వ్యక్తిగత శ్రద్ధతోనే మంచి ఫలితాలు సాధ్యం....విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబు....అనుభవం కలిగిన ఉత్తమ ఉపాధ్యాయులతో విద్యాబోధనను అందించడమే కాకుండా ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ చూపడం వల్లనే రాష్ట్రంలోనే అత్యుత్తమ ఫలితాలను లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల విద్యార్థులు సాధించగలిగారని ఆ సంస్థల డైరెక్టర్లు అయిన మాగంటి శ్రీనివాస వరప్రసాద్ మాగంటి రమేష్ బాబు లు స్పష్టం చేశారు. ఉత్తమ ఫలితాలను సాధించిన సందర్భంగా కళాశాల ఆవరణలో నిర్వహించిన అభినందన సభలో వారు మాట్లాడుతూ. గత నలభై ఏళ్ల నుండి ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్న లక్ష్యంతో సాధారణ ఫీజులతో అత్యుత్తమ విద్యనుఅందించగలుగుతున్నామని అన్నారు. మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుంటూనే శాస్త్రీయమైన పద్ధతిలో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధను చూపుతూ వారిలోని పరీక్ష భయాన్ని పోగొట్టేందుకు ప్రణాళిక బద్ధంగా రోజువారి పరీక్ష విధానాన్ని అవలంబిస్తూ వెనక పడుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టిని సారిస్తూ వారికి అర్థమయ్యే రీతిలో విద్య బోధనను అందించడమే లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థల యొక్క ప్రత్యేకత అని వారు స్పష్టం చేశారు. విశాలమైన తరగతి గదులు ఆహ్లాద కరమైన వాతావరణంలో ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహిస్తూ విద్యార్థులకు వచ్చే సందేహాలను ఎప్పటికప్పుడు నివృతి చేస్తూ విద్యాబోధన అందించడం వల్లనే ప్రతి సంవత్సరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు అగ్రస్థానంలో నిలుస్తున్నారు అని అన్నారు. ఈ ఫలితాలతో తమపై బాధ్యత మరింత పెరిగిందని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తో కలిసి సమిష్టిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రసాద్ బాబు రమేష్ బాబులు హామీ ఇచ్చారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. అదేవిధంగా ఇంతటి విజయానికి కృషిచేసిన కళాశాల అధ్యాపక బృందాన్ని శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బషీరుద్దీన్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కి కృతజ్ఞతలు తెలిపిన మండల బీజేపీ నాయకులు

తలమడుగు ఏప్రిల్ 22( నిజం చెపుతాం ): జిల్లా ఎంపీ గొడం నగేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు మండల బీజేపీ నాయకులు. తలమడుగు మండల కేంద్ర అభివృద్ధి కి ఎన్ ఆర్ టీ జి ఎస్ సి సి రోడ్స్ కు 1 కోటి 50 వేల రూపాయలు నిధులను అలాగే కొలం గుడాలకు 1 కోటి 80 లక్షలు మొత్తం 2 కోట్ల 80 లక్షల 50 వేల రూపాయలను మండలానికి కేంద్రం యొక్క నిధులు ఇచ్చినందుకు అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు నాయకులు.వారు మాట్లాడుతూ మండల అభివృద్ధి కి అన్ని రకాలుగా అన్ని విధాలుగా ఎంపీ నగేష్ సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా ముందు ఉంటున్నారని మండల అభివృద్ధి కోసం మరిన్ని నిధులు ఇవ్వడానికి ఎంపీ సిద్ధంగా ఉన్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కనపర్తి చంద్రకాంత్ మాజీ జెడ్పీటిసి జక్కుల ప్రభాకర్ బీజేవైఎం మండల అధ్యక్షులు దాతాజీ కిరణ్ గిరిజన మోర్చా అధ్యక్షులు బోండ్ల వెంకటస్వామి పాయల్ జ్ఞానదేవ్ శార్త



స్వామి నారాయణరెడ్డి మోహన్ రెడ్డి అశోక్ రెడ్డి శ్రీనివాస్ రాంజీ సంతోష్ ప్రేమేందర్ రెడ్డి రామ్ రెడ్డి రజినీకాంత్ కోరండ్ల పురుషోత్తం శ్రీనివాస్ రెడ్డి కైలాస్ కిష్టు శైలేందర్ సంజయ్ అశోక్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

**- తలమడుగు మండల బీ ఆర్ స్ పార్టీ యువ నాయకులు పిడుగు అభిరామ్ రెడ్డి**
**- తలమడుగు మండలం గ్రామ గ్రామన వాల్ పెయింటింగ్**
**- ఛలో వరంగల్ అంటూ గ్రామాల్లో విస్తృత ప్రచారం**
**- ఎమ్మెల్యే అనిల్ పిలుపుతో సిద్దమవుతున్న బోథ్ నియోజకవర్గం**

తలమడుగు ఏప్రిల్ 22( నిజం చెపుతాం ): బీఆర్ స్ పార్టీ 25 ఏండ్ల వార్షికోత్సవం సందర్భంగా వరంగల్ లో ఈనెల 27వ తేదీన నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పిలుపు మేరకు తలమడుగు మండలం లో కంకణం కట్టుకొని సభకు సిద్దమవుతూ గ్రామాల్లో గోడలపై వాల్ పెయింటింగ్ వేస్తున్నారు బీ ఆర్ స్ నాయకులు. ఈ సందర్భంగా తలమడుగు మండల బీ ఆర్ స్ యువ నాయకుడు పిడుగు అభిరామ్ రెడ్డి మండలం లో ప్రధాన విధుల లో రాజతోత్సవ సభను




విజయవంతం చెయ్యాలని వాల్ పెయింటింగ్ ను వేశారు. పిడుగు అభిరామ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కలలను సాకారం చేసిన పార్టీ బీ ఆర్ స్ పార్టీ అని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రజల మనస్సు లో చిరకాలము నిలుచే పార్టీ కేవలం బీ ఆర్ స్ పార్టీ అని అన్నారు.ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నేతృత్వం లో ఏప్రిల్ 27 న వరంగల్ లోనీ ఎల్కతుర్తి లో జరుగబోయే బీ ఆర్ స్ పార్టీ 25 వసంతాల సభను విజయవంతం చెయ్యాలని నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల సంచలన ఫలితాలు




## - ఇంటర్మీడియట్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత

బోనకల్, ఏప్రిల్ 22 .నిజం చెపుతాం:బోనకల్ మండలంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు. కస్తూరిబా బాలికల వసతి గృహం విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం, బై పి సి లో పి.అభిరామ్ 936,ఎం పి సి లో, వి. లిఖిత 929 మార్కులతో మొదటి రెండు స్థానాల్లో నిలిచారు.ఇంటర్ మొదటి సంవత్సరం లో ఎం పి సి, నుండి ఎస్. భార్గవ్ 439మార్కులు, %ూ౧%. అఫ్రిద్ 419 , వి.అరవింద్ కుమార్ 404 మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ద్వితీయ సంవత్సరం పరీక్ష 78 మంది హాజరుకాగా 47 మంది ఉత్తీర్ణత సాధించారు, మొదటి సంవత్సరం 81 మంది పరీక్షకు హాజరు కాగా 34 మంది ఉత్తీర్ణత సాధించారు, కళాశాల 60శాతం ఉత్తీర్ణత సాధించింది అని ప్రిన్సిపాల్ యల్. నళినిశ్రీ తెలిపారు. కస్తూర్బా బాలికల వసతి గృహం నందు సెకండ్ ఇయర్ సి ఇ సి, లో తోటపల్లి సౌమ్య కి 932, మొదటి సంవత్సరం సి ఇ సి,లో కొత్తపల్లి నందిని కి 453, ఎం పి హెచ్ డబ్ల్యు మొదటి సంవత్సరంలో పడిశాల మేఘన కి 489. ద్వితీయ సంవత్సరం ఎం పి హెచ్ డబ్ల్యూ, శివరాత్రి శైలజ 959, మార్కులు సాధించి బాలికల వసతి గృహం నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిదని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది హర్షాన్ని తెలియచేసారు. విద్యార్థులను అభినందించారు,తహసిల్దార్ అభినందనమండలంలో విద్యార్థులు కనబరిచిన ప్రతిభకు మండల తహసిల్దార్ అన్నిశెట్టి పున్నం చందర్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# వాహనదారులు నిబంధనలు పాటించాలి

## - వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి ఎస్సై అంజమ్మ

తలమడుగు ఏప్రిల్ 22( నిజం చెపుతాం ): వాహనదారులు నిబంధనలు పాటించాలనీ వాహనదారులకు అవగాహన కల్పించారు తలమడుగు ఎస్సై అంజమ్మ. మంగళ వారం ఉండం ప్రాంతం లో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై అంజమ్మ మాట్లాడుతూ వాహనాదారులు ఎల్లప్పుడు తమ వెంట ధృవీకరణ పత్రాలు ఉంచుకోవాలని వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలిపారు. ద్విచక్రవాహనాలు నడిపేవారు త ప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించే ఉద్దేశంతో వాహనాలు తనిఖీ చేస్తున్నామన్నారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వ రాదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.దాంతో పాటు మైనార్లకు వాహనాలు ఇచ్చిన వారి పైన కూడా కేసు నమోదు చేస్తామని ద్విచక్ర వాహన దారులు తప్పకుండ హెల్మెట్ ధరించాలి వాహనదారులు



బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు పరిమితికి మించి ప్రయాణం చెయ్యరాదని వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్స్ తో పాటు ఇన్సూరెన్స్ ఆర్ సి లైసెన్స్ కలిగిఉండాలన్నారు.ఒకవేళ పెండింగ్ చలన్స్ ఉంటే వాటిని క్లీయర్ చేసుకోవాలని తెలిపారు. ఎస్సై వెంట పలువురు కానిస్టేబుల్స్ ఉన్నారు

# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల హవా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 22 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: అందరికీ అతికిష్టంగా అనిపించేటటువంటి జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో బ్రహ్మాండమైన రిజల్ట్ సాధించిన శ్రీ చైతన్య విద్యార్థులు ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరిలో 300 కి 300 మార్కులతో ఓపెన్ కేటగిరీలో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించిన శ్రీ చైతన్య హైదరాబాద్ విద్యార్థులు ఆల్ ఇండియా టాప్ 100 లోపు 10 ర్యాంకులు హైదరాబాద్ విద్యార్థుల వే వివిధ కేటగిరీల్లో ఒక్క తెలంగాణ నుండి శ్రీ చైతన్య హైదరాబాద్ విద్యార్థుల వి 46 ఆల్ ఇండియా ర్యాంకులు వరుసగా మూడు సంవత్సరాలుగా జేఈఈ మెయిన్స్ 300 కి 300 మార్కులతో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించిన అజయ్ రెడ్డి వంగల ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరి భాగంలో మొదటి ర్యాంక్ సాధించిన దేవదూత మాజీ సెన్సేషన్ హ్యాట్రిక్ రికార్డు సాధించిన ఘనత ఒక శ్రీ చైతన్య హైదరాబాదు విద్యార్థులది విద్యార్థులను అభినందిస్తూ శ్రీ చైతన్య మణుగూరు పాఠశాలలో కేక్ కట్ చేసి ర్యాంకులు సాధించిన విద్యార్థులను శ్రీ చైతన్య పాఠశాల మణుగూరు జో న్ ఏజీఎం జయప్రకాష్




కోఆర్డినేటర్ వెంకట్ పాఠశాల ప్రిన్సిపల్ యుగంధర్ డీన్ భాస్కర్ రెడ్డి సి బ్యాచ్ ఇంచార్జ్ కొమరయ్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు

# రోజు రోజుకు పెరుగుతున్న బీసీ సైన్యం

## - ఇందిరానగర్‌లో బీసీ సేన మహిళా గ్రామ కమిటీ నియామకం౩ా

%షాద్ నగర్ ఏప్రిల్ 22 (నిజం చెపుతాం )బీజిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో బీసీ సేన మహిళా గ్రామ కమిటీని మండల మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నియమించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జాతీయ బీసీ సేన అధ్యక్షుడు గౌరవనీయ బర్క కృష్ణ యాదవ్ మాట్లాడుతూ'గ్రామ స్థాయిలో మహిళల నాయకత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా బీసీ సామాజికవర్గంలో అద్భుతమైన మార్పు సాధ్యమవుతుంది. ప్రతి బీసీ మహిళ సమాజ మార్పుకు చైతన్యంగా నిలవాలి" అని అన్నారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బీసీ సేన ఉపాధ్యక్షుడు గౌరవనీయ పసుపుల ప్రశాంత్ (షాద్‌నగర్) మాట్లాడుతూ ఇందిరానగర్ గ్రామ మహిళా కమిటీ బలంగా ఏర్పడటం ద్వారా బీసీ మహిళలు సామాజికంగా, రాజకీయంగా మరింత ముందుకు రావడానికి ఇది వేదికగా నిలుస్తుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జివ్వ సుధాకర్, యువజన జిల్లా కార్యదర్శి దేశముని శివ, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, శాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖర్ భూషణ్ నరేష్, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, ఫరూఖ్‌నగర్ మండల మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ, టౌన్ మహిళా అధ్యక్షురాలు



కాటం భాగ్యలక్ష్మి, సుగిరి శారద గౌడ్, ప్రచార కార్యదర్శి చేరుకు మమత, మండల అధ్యక్షుడు మేకల వెంకటేష్, అసెంబ్లీ యువజన అధ్యక్షుడు పాలాది శ్రీనివాస్, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు మల్కాపురం రవి, చెన్న బాలరాజ్ పాల్గొన్నారు.అలాగే స్రవంతి, అందే పుష్పమ్మ, ప్రచార కార్యదర్శి ఏలూరు వసంత, హాజీపల్లి గ్రామ మహిళా అధ్యక్షురాలు సింగారం సరళ తదితర మహిళా నాయకులు పాల్గొని కమిటీకి అభినందనలు తెలిపారు.ఇందిరానగర్ గ్రామంలో బీసీ సేన మహిళా విభాగం బలపడటం ద్వారా, బీసీ హక్కుల సాధన మరింత దృఢంగా కొనసాగుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు..

# పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరించిన

కేశంపేట ఏప్రిల్ 22(నిజం చెపుతాం) ఈరోజు హైదరాబాద్ లోని మహబూబునగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీ మతి డికే అరుణ నివాసంలో కేశంపేట మండల కేంద్రంలో అరెకటికల కుల



దేవతయిన ఈర నాగమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం వచ్చే నెల 15/16 తేదీలలో జరగనున్న కార్యక్రమనికి సంబంధించిన గోడ పత్రికను పార్లమెంటు సభ్యురాలు డికే అరుణ ఆవిష్కరించారు ఈ సందర్భంగా డికే అరుణ ను శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రిక ను అందించారు ఈ కార్యక్రమంలో ఆరెకటిక పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మల్తూంకర్ శివాజి .నాగేశ్వర్.నరేష్.మల్లేష్.నర్సింగ్.నరేష్.రఘురాం .మధుసూదన్ గౌడ్.తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీలలో పోషణ పక్ష వారోత్సవాలతో అనేక ఉపయోగాలు

## - సిడిపిఓ శాంతి రేఖ

మాడ్గుల ఏప్రిల్ 21 (నిజం చెపుతాం):పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవడం వలన గర్భిణీలు,బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని, గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో భోజన పక్ష వారోత్సవాలను నిర్వహించి గర్భిణీలు,బాలింతలు,కిశోర బాలికలకు అవగాహన కల్పించడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ శాంతి రేఖ అన్నారు. మండల కేంద్రమైన మాడ్గుల లోని జయప్రకాష్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం వారోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు ఆరోగ్యకరమైన కొవ్వులు



ఫైబర్ల మిశ్రమాలతో కూడిన ఆహారం ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెప్పారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం,గర్భిణీ మహిళలకు సీమంతాలను నిర్వహించారు.బాలింతలు రెండేళ్ల వరకు ఆకుకూరలు, కూరగాయలు పండ్లు తినడం వల్ల బిడ్డ ఆరోగ్యకరంగా ఉంటారని పేర్కొన్నారు.కిశోర బాలికలు మంచి ఆహారం తీసుకున్నట్లయితే ఆరోగ్యంగా ఉండి ముందు ముందు రక్తహీనత వంటి రుగ్మతలకు గురికాకుండా ఉంటారని వివరించారు.కార్యక్రమంలో సూపర్వైజర్ జయమ్మ, అంగన్వాడి టీచర్లు హైమావతి,యాదమ్మ,రాణి, పద్మ,ఏఎన్ఎం పద్మావతి,ఆశా కార్యకర్త వెంకటమ్మ,కిశోర బాలికలు,గర్భిణీలు,తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.హా

# అన్ని జన్మలలో కల్లా మానవ జన్మే అత్యుత్తమం

**- డా. కొమ్ము వెంకన్న బాబు**

షాద్ నగర్ ఏప్రిల్ 22 (నిజం చెపుతాం )టీ అన్ని జన్మలలో మానవ జన్మే అత్యుత్తమమైనదని, దీనిని సార్థకం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు పేర్కొన్నారు. మంగళవారం నాడు షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చటాన్‌పల్లి, రామ్‌నగర్ కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో కీర్తిశేషులు అడిషనల్ ఎస్పీ పద్మాకర్ రావు జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. వెంకన్న బాబు మాట్లాడుతూ...మనిషిగా జన్మించాక ఎంతకాలం బ్రతికామో కాదు, సమాజానికి ఎంత సేవ చేశామన్నదే ముఖ్యం అని పేర్కొన్నారు. మానవ జీవిత విలువలపై పాఠం చెప్పిన ఆయన, కీర్తిశేషులు పద్మాకర్ రావు సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.అనంతరం పిల్లలకు ఉచితంగా పలకలు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. అలాగే, సీనియర్




సిటిజన్లను సత్కరించి ఘనంగా సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో రాధా పద్మాకర్ రావు, అర్జున్ రావు, సూపర్‌వైజర్ వెంకటమ్మ, టీచర్లు పద్మ, జయమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం

**- కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌లి**

జగిత్యాల, ఏప్రిల్ 22 (నిజం చెపుతాం )మంగళవారం రోజున జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం లోని కోనాపూర్ గ్రామం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి మంగళ వారం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. నాణ్యమైన ధాన్యాన్ని తప్ప తాలు లేకుండా రైతులు శుభ్రం చేసి తీసుకురావాలని అన్నారు అదేవిధంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. సీరియల్ నెంబర్ పాటించాలి రోజు మ్యాచర్ వచ్చిన వెంటనే తూకం వేసి రైస్ మిల్లర్లకు పంపాలి హమాలీ లను ఎండలు ఎక్కువ ఉన్నందున పొద్దున మరియు సాయంత్రం పని చేసుకోవాలని అన్నారు ఎండలు ఎక్కువ ఉన్నందున ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ స్ సెంటర్లో అందుబాటులో ఉంచుకోవాలి త్రాగునీరు ఉండే విధంగా చూడాలని



అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో లో జిల్లా సహకార అధికారి సి హెచ్ మనోజ్ కుమార్, జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, సారంగాపూర్ తహసిల్దార్ జమీర్ . ఎంపీడీవో కోనాపూర్ పీఏసీఎస్ చైర్మన్ జి. మల్లారెడ్డి, సారంగాపూర్ పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కేంద్రమంత్రికి నాచారం ఐఐసిటి క్వార్టర్స్ వద్ద రోడ్డును వెడల్పు చేయాలని వినతి పత్రం ఇచ్చిన బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 22 (నిజం చెపుతాం) నాచారం ప్రధాన రహదారిలో ఐఐసిటి ఇన్స్టిట్యూట్ ఐఐసిటి క్వాటర్స్ వద్ద బాటల్ నెక్కుగా ఉన్న రోడ్డును వెడల్పు చేయాలని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ కు విన్నవించడం జరిగింది .ఈ సమస్యపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కేంద్రమంత్రికి చాలా వివరంగా తెలియజేయడం జరిగింది. ప్రధానంగా నాచారంలో పెద్ద పెద్ద స్కూల్లు అనేకం ఉండడం ఇదే కాకుండా చర్లపల్లి కొత్త రైల్వే స్టేషన్ కు వెళ్లే దారి కూడా ఇదే కావడం వల్ల నిత్యం ఈ ప్రధాన రహదారిపై వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇది కాకుండా ఎన్ ఎఫ్ సి, ఈ సి ఐ ఎల్ కంపెనీలకు వెళ్లేవారు కూడా ఇదే దారి గుండా వెళు తుంటారు ఇది కాకుండా ఐఓసీఎల్ బీపీసీఎల్ కంపెనీల అనేక పెట్రోల్ డీజిల్ ట్యాంకర్లు ఇదే దారి గుండా వెళ్తుంటారని తెలియజేయడం జరిగింది, నాచారం నుండి హబ్సిగూడ వెళ్లే వారికి ఐఐసిటి కాంపౌండ్ వాల్ ప్రారంభమయ్యే వరకు సునాయాసంగా వచ్చిన ఐఐసిటి కాంపౌండ్ వాల్ నుండి



హబ్సిగూడ వరకు వెళ్లడానికి కనీసం 15 నిమిషాలు పడుతుందని తెలియజేయడమైనది. సమస్యను విన్న కేంద్రమంత్రి తప్పకుండా రోడ్డు వెడల్పుకు సహకరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఐఐసిటి శ్రీనివాస్ రెడ్డి
సీ సీ యం బి డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తికుంట పెద్ద చెరువు ర్యకాల్ సర్వే చేపట్టిన ఇరిగేషన్ అధికారులు

సంగారెడ్డి జిల్ల నారాయణఖేడ్ ప్రతినిధి ఏప్రిల్ 22(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండలం ర్యకాల్ గ్రామ పరిధిలోని పత్తికుంట పెద్ద చెరువు ను తూము దగ్గర లీకేజీ ఉండడం వలన మంగళవారం రోజు చెరువును పరిశీలించిన నీటిపారుదల శాఖ అధికారులు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు నాగరాణి, మేఘన, రాజు, వర్క్ ఇన్స్పెక్టర్ గంగారాం, లాస్కర్లు పత్తికుంట పెద్ద చెరువు ర్యాకల్ ను చూడడం జరిగింది చెరువుకు వర్ష కాలం సీజన్ లో తూము పక్కన బతుకమ్మ మెట్ల దగ్గర నుండి లీకేజీ కావడం జరిగింది మంగళవారం రోజున చెరువు కు అవసరం ఉన్న తూము శేటర్లు మెట్ల దగ్గర లీకేజీ వున్న పనులకు చెరువు కట్ట పైన వున్న చెట్లను క్లిన్ చేయుటకు ప్రతిపాదనలు పంపుటకు సిద్ధం చేస్తామని



పేర్కొన్నారు

# స్టార్టప్ లేబరేటరీ ని ప్రారంభించిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 22 (నిజం చెపుతాం)కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ హైదరాబాద్ లో సి ఎస్ ఐ ఆర్ స్టార్ట్ అప్ కాంక్లేవ్ ను ప్రారంభించారు. నగరంలోని సి ఎస్ ఐ ఆర్ లాబొరేటరీలు, ఐఐసిటి , సీసీ ఎం బి, ఎన్ జి ఆర్ ఐ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ సదస్సులో 70 పైగా స్టార్టప్ లు తమ ఉత్పత్తులు, ఐడియాలను ప్రదర్శించాయి.ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ , ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# నర్సింగ్ రావు పల్లి ఊర చెరువు సర్వే చేపట్టిన రెవెన్యూ అధికారి

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం ( నిజం న్యూస్) ఏప్రిల్ 22నిజాంసాగర్ మండల కేంద్రంలో నర్సింగ్ రావు పల్లి గ్రామ శివారులో ఊర చెరువు ను మంగళవారం రోజున ఊర చెరువును సర్వే చేపట్టిన రెవెన్యూ అధికారి శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారి ఏక్ నాథ్ మరియు నర్సింగ్ రావు పల్లి ఊర చెరువు కబ్జా అవుతున్నదని నర్సింగ్ రావు పెల్లికి చెందిన రిపోర్టర్ చిలుకచంకరి గారు గత కొన్ని నెలల క్రితం నిజాంసాగర్ మండల రెవెన్యూ డిపార్ట్మెంట్ కి ఫిర్యాదు చేయగా మరియు జిల్లా సబ్ కలెక్టర్ కిరణ్మయి మేడంకు ఫిర్యాదు చేయగా వెంటనే మండల సర్వే ను పంపించారు మరియు రిపోర్టర్ చిలుక శంకరి గారు మాట్లాడుతూ కలెక్టర్ కిరణ్ మై మేడంకు ధన్యవాదాలు చేస్తున్నానని వెంటనే ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు చెరువును పెంచింగ్ కటింగ్ చెయ్యాలని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు కోరారు మరియు ప్రభుత్వ భూమిని ప్రభుత్వమే కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో సుబ్బురి మొగులయ్య రాఘవేంద్ర గౌడ్ రిపోర్టర్ లింగం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు అర్ల అభిషేక్ కమ్మరి



హనుమాన్లు సుబ్బురి ప్రశాంత్ సుబ్బురి కుమార్ కురుమ మల్లయ్య ఇడికి నాగ గౌడ్ సుబ్బురి కాసారం రాజబోయిన మైపాల్ సుబ్బూరి పెంటయ్య రాజబోయిన చిన్న సాయిలు లొద్ద పోచయ్య వీరు పాల్గొన్నారు

# శంకర్ భవన్ స్కూల్ ను ఆదర్శంగా తీర్చి దిద్దుతా



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22 (నిజం చెపుతాం):- జిల్లా కేంద్రంలోని కోటగల్లి శంకర్ భవన్ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా, మౌలిక సదుపాయాల నాణ్యతను మెరుగుపరచడానికి పీఎం శ్రీ పథకం కింద శంకర్ భవన్ పాఠశాల ఎంపిక చేసి గత సంవత్సరం రూ. 27 లక్షలు, అటల్ టింకరింగ్ ల్యాబ్ కొరకు రూ. 10 లక్షల నిధులుకేటాయించడం జరిగిందన్నారు.

# సన్నబియ్యం లబ్దిదారుల ఇంట్లో టీపీసీసీ అధ్యక్షుడి భోజనం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22 (నిజం చెపుతాం):- నిజామాబాద్ నగరంలో సన్న బియ్యం లబ్దిదారులు నరేందర్, లక్ష్మి దంపతుల ఇంట్లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంగళవారం సహసంపక్తి భోజనం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సన్నబియ్యం అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గడుగు గంగాధర్, కేశ వేణు, విపుల్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**- ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలి**

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 22 (నిజం చెపుతా%శీ%)ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.మంగళ వారం డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలి అని ఆయన అన్నారు.27 న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఉప్పల్ వ్యాప్తంగా గులాబీ జెండా ఎగరేయాలి అని ఆయన కోరారు.రేవంత్ రెడ్డి పాలన పెయిల్ అయింది.. హైడ్రా పేరుతొ పేద ప్రజల జీవితాలు నాశనం చేసిండు, భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పోసుకున్నాడు. మూగ జీవాలు రేవంత్ రెడ్డిని క్షమించవు అని ఆయన అన్నారు.రుణమాఫీ చేస్తా అని సగం రుణమాఫీ చేసి



చేతులు ఎత్తేసిండు అని ఆయన తెలిపారు.వానకాలం రైతుబందు ఎగొట్టిన డబ్బులు 13 వేల కోట్లు.. రుణమాఫీ చేసింది 14 వేల కోట్లు అంటే రైతుబందు ఎగొట్టి రుణ మాఫీ సగం చేసిండు అని ఆయన అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున రావాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు , మాజీ కార్పొరేటర్లు, మాజీ డివిజన్ అధ్యక్షులు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 'పెట్టుబడిదారులపై విజయం సాధించిన విప్లవ కార్డు లెనిన్'

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22 (నిజం చెపుతాం):- ప్రపంచంలో పెట్టుబడిదారులపై విజయం సాధించి ఎర్రజెండా ఎగరవేసిన మొదటి విప్లవ వీరుడు కామ్రేడ్ లేనిన్ అని సిపిఐ రాష్ట్ర నాయకులు భూమన్న పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో లెనిన్




జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రష్యాలో ఎర్రజెండాను ఎగురవేసిన విప్లవ వీరుడని అన్నారు. దోపిడి, పీడనలు, అణచివేతలు, మతోన్మాద దాడులకు గురవుతున్న ప్రజలు లెనిన్ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు.

# నూతన బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన మహేశ్ కుమార్ గౌడ్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా కేంద్రం శివారులో బోర్గాం(పీ) వాగు పై నిర్మించిన బ్రిడ్జి నిర్మాణం పనులను నిజామాబాద్ ఏజెన్సీ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పరిశీలించారు. రూ.10 కోట్ల తో నిర్మించిన ఈ బ్రిడ్జి ఎల్లమ్మ గుట్ట



బోర్గాం గ్రామాలను కలుపుతూ నిర్మించారు. అమ్మ వెంచర్ నివాసితులు మహేశ్ కుమార్ గౌడ్ ఘనంగా సన్మానించారు. అమ్మ వెంచర్ల రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని ఈ సందర్భంగా కోరారు.

# పోస్టర్ కాదు ఇది తెలంగాణ జాతిపిత పిలుపు,,,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 22 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాసంలో మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం శాసనసభ్యులు కేపీ వివేకానంద ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి తారక రామారావు చేతులమీదుగా చలో వరంగల్ బహిరంగ సభ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి శాసనసభ్యులు కెపి వివేకానంద ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇది కేవలం పోస్టర్ కాదు ఇది తెలంగాణ జాతిపిత కెసిఆర్ పిలుపు, నూతన మార్గాల వైపు చలో వరంగల్ ఒక కొత్త తలుపు కేటీఆర్ ముందర ఉండంగా ఆశల జెండా ఎగిరింది వరంగల్ గర్వంగా ప్రజాబలం మెరిసింది అని తెలియజేస్తూ తెలంగాణ రజతోత్సవ సభను లక్షలాదిగా తరలి వెళ్లి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో




కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సీనియర్ నాయకులు ఉద్యమకారులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ రిజల్ట్స్: 32 స్థానంలో నిజామాబాద్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22 (నిజం చెపుతాం):- ఇంటర్ ఫలితాలలో నిజామాబాద్ జిల్లా విద్యార్థులు నిరాశపరిచారు. మొదటి సంవత్సరం ఫలితాలలో 51.88 ఉత్తీర్ణతతో 27వ స్థానంలో నిలిచారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 58.47 శాతం ఉత్తీర్ణతతో 32వ స్థానానికి పరిమితమయ్యారు.

